జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 109 | హైదరాబాద్, ఫిబ్రవరి 09 బుధవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# దర్జాగా.. దందా..!

## టార్గెట్ దాటితే స్పెషల్ ఆఫర్..


మెదక్, : మెదక్ జిల్లాలో నిషేధిత గుట్కా వ్యాపారం జోరుగా సాగుతోంది. తెల్లవారుజాము నుంచే గుట్కా ప్యాకెట్లు పల్లెలకు చేరవేసే యంత్రాంగం రెడీ అయ్యింది. ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు నెంబర్ ప్లేట్‌లు లేని బైక్ ఢిక్కీల్లో గుట్కా ప్యాకెట్లను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం దాకా వారికి ఇచ్చిన టార్గెట్ ప్రకారం పల్లెలు, పట్టణాల్లోని కిల్లీకొట్టు కిరాణా దుకాణాలకు చేరవేస్తున్నారు. టార్గెట్‌కు మంచి గుట్కాను అమ్మిన వారికి వ్యాపారులు స్పెషల్ ఆఫర్లు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇట్లా గుట్కా బ్యాగుల తరలింపు సమయంలో ఒక వేళ పోలీసులకు దొరికినా పెద్దగా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. సదరు సిబ్బందికి బడా వ్యాపారుల నుంచి ముందుగానే సమాచారం ఉందని తెలుస్తోంది. దీంతో గుట్కా రవాణాకు అడ్డులేకుండాపోతుంది. తెల్లవారు నుంచే మారుమూల మండల కేంద్రాల స్థావరాల నుంచి పల్లె పల్లెకు నిషేధిత గుట్కాలను సరఫరా చేస్తున్నారు. వ్యాపారులు భారీ వాహనాల్లో కాకుండా నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై స్థానికేతరులను నెలవారీ వేతనాలకు కుదుర్చుకుంటున్నారు. సదరు వాహనదారులు గన్నీ బ్యాగుల్లో యూరియా, డిఏపి ఖాళీ బ్యాగుల్లో నగటున ఒక్కో వాహనంపై ఇద్దరేసి వ్యక్తులు రూ.లక్షలాది సరుకును సరఫరా చేస్తున్నారు. కిరాణా దుకాణానికి వెళ్లి అడిగి కావాలంటే సరుకువేస్తారు. దుకాణదారునికి ముట్టజెప్పే సమయంలో సార్ సరుకు కాస్త జాగ్రత్త ఎంక్వయిరీకి వస్తే విషయం ఏమాత్రం చెప్పకండి, ఎటు నుండి వచ్చారు. ఏ వాహనం ఉంది, ఎలాంటి పోలికలు ఉన్నాయని అడిగినా తెలియదని చెప్పాలని ముందస్తు గానే సూచనలిస్తున్నారు. ఉదయం పూట (మిగతా 2లో..)

## మోదీ దిష్టిబొమ్మలను ఎక్కడికక్కడ కాలబెట్టాలే: రేవంత్ రెడ్డి పిలుపు



హైదరాబాద్ : ఏపీ విభజనపై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో కాక పుట్టిస్తున్నాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో మోదీ ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. పార్లమెంటులో మైకులు ఆపేసి, చర్చ లేకుండానే ఏపీని కాంగ్రెస్ విభజించిందని విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఎక్కడికక్కడ మోదీ దిష్టి బొమ్మలను కాలబెట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన మోదీ మోసం చేశారని రేవంత్ విమర్శించారు. బీజేపీ సీనియర్లను మోసం చేసి మోదీ ప్రధాని అయ్యారని అన్నారు. ఒక ఓటుకు రెండు రాష్ట్రాలు అంటూ తెలంగాణలో బీజేపీ ప్రచారం చేసుకోలేదా? అని ప్రశ్నించారు. మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేసిన వాజ్ పేయి.. తెలంగాణకు మాత్రం మొండి చేయి చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పట్లోనే తెలంగాణను ఇచ్చి ఉంటే వందలాది మంది ప్రాణాలు పోయేవి కాదన్నారు రేవంత్. ఏపీ నేతలు ఎంతో ఒత్తిడి చేసినా సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారని అన్నారు. ఒక రాష్ట్రంలో పూర్తిగా నష్టపోతామని తెలిసినా తెలంగాణను ఇచ్చారని చెప్పారు.

## ఆసియాలో టాప్ కుబేరుడు.. అదానీ



ముంబై : ఇప్పటివరకు దేశం లోనే కాదు ఏషియాలోనే అపర కుబేరుడు ముఖేష్ అంబానీ. తాజాగా మారినలెక్కలప్రకా రం అదానీగ్రూప్‌ల అధినేత గౌతమ్ అదానీ ఏషియా నంబర్ కుబేరుడిగా అవతరించారు. (మిగతా 2లో..)

## బీజేపీకి సిగ్గుందా? : మమత బెనర్జీ



లక్నో : ఉత్తర ప్రదేశ్ శాసన సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి, తమ ఓటును వృథా చేసుకోవద్దని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమత బెనర్జీ ప్రజలను కోరారు. ఆమె మంగళవారం సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎస్పీ నేతృత్వంలోని కూటమికి మద్దతు తెలిపేందుకు ఆమె ఇక్కడికి వచ్చారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో కోవిడ్-19 మహమ్మారి తీవ్రంగా ఉన్న సమయంలో సరైన రీతిలో వ్యవహరించలేదని మమత బెనర్జీ ఆరోపించారు. ఈ మహమ్మారి రెండో ప్రభంజనం సమయంలో యోగి పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీని ఓడించడం కోసం ప్రచారంలో తలమునకలై ఉన్నారన్నారు. కోవిడ్ వల్ల ప్రజలు ప్రాణాలను కోల్పోతూ ఉన్నపుడు మీరెక్కడున్నారని (మిగతా 2లో..)

## హైదరాబాద్ లో బాష్ పెట్టుబడులు

### 3వేల మందికి ఉద్యోగ అవకాశాలు: మంత్రి కేటీఆర్



హైదరాబాద్ : ప్రపంచ ఇండస్ట్రీయల్ ఇంజినీరింగ్ దిగ్గజం, ప్రముఖ గృహోపకరణాల సంస్థ తమ వ్యూహాత్మక కేంద్రంగా హైదరాబాద్ ని ఎంచుకుందని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. జర్మనీ బహుళజాతి సంస్థ బాష్ హైదరాబాదుకు వస్తోందంటూ తెలంగాణ మంత్రి కేటీఆర్ వెల్లడించారు. బాష్ సంస్థ హైదరాబాదులో గ్లోబల్ సాఫ్ట్ వేర్ టెక్నాలజీ సెంటర్ తో పాటు, పరిశోధన , అభివృద్ధి (ఆర్ అండ్ డి) కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయనుందని కేటీఆర్ వివరించారు. ప్రతిపాదిత కేంద్రాల ద్వారా సుమారు 3 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

## మోదీ వ్యాఖ్యలపై హరీష్ రావు ఘాటు విమర్శలు



సిద్దిపేట: పార్లమెంట్ సాక్షిగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ ప్రజలను అవమానించారని ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. బీజేపీకి తెలంగాణపై మొదట్నుంచి ప్రేమ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పోతారం (జె) గ్రామంలో దళిత బంధు పథకం లబ్దిదారులకు అవగాహన సదస్సు కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే సతీష్ కుమార్ మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ వ్యాఖ్యలపై హరీష్ విమర్శలు గుప్పించారు.తెలంగాణలో ఇంతమంది బలిదానాలకు కాంగ్రెస్, బీజేపీ కారణం కాదా? అని ప్రశ్నించారు. (మిగతా 2లో..)

## మంచు కొండలు కూలి.. ఏడుగురు జవాన్లు మృతి



అరుణాచల్ ప్రదేశ్ :బోర్డర్ లో విషాద ఘటన చోటు చేసుకుంది. అరుణాచల్ ప్రదేశ్ లోని కమెంగ్ సెక్టార్ లో ఏడుగురు ఆర్మీ సైనికులు ప్రాణాలు కోల్పోయారు. 14,500 అడుగుల ఎత్తులో ఉన్న ఈ ప్రాంతంలో ఆదివారం సైనికులు పెట్రోలింగ్ చేస్తుండగా ఒక్కసారిగా మంచు కొండలు విరిగిపడ్డాయి. దీంతో వాటి కింద చిక్కుకుపోయిన సైనికులను కాపాడేందుకు ఆర్మీ రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించింది. తీవ్రమైన హిమపాతం కొనసాగుతున్నా సరే.. ఆ ప్రతికూల వాతావరణంలోనూ సహాయ చర్యలను చేపట్టినప్పటికీ లాభం (మిగతా 2లో..)

## యూపీ ఎన్నికల మేనిఫెస్టో..

### వాళ్లకు ఉచితంగా స్కూటీలు, వృద్ధ మహిళలకు బస్ పాస్‌లు



న్యూఢిల్లీ: ఉత్తర్‌ప్రదేశ్‌లో తొలి దశ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో అధికార బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసింది. లోక్ కల్యాణ్ సంకల్ప్ పత్ర్ పేరుతో ఉన్న ఈ మేనిఫెస్టోను పార్టీ సీనియర్ నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, యూపీ బీజేపీ చీఫ్ స్వతంత్ర దేవ్ సింగ్ మంగళవారం విడుదల చేశారు. రైతులు, యువత, బాలికల సంక్షేమమే ప్రధానాంశంగా మేనిఫెస్టో రూపొందించింది. ఐదేళ్లపాటు రైతులకు ఉచిత కరెంట్ ఇస్తామని.. వరి, గోధుమలపై కనీస మద్దతు ధర పెంచుతామని హామీ ఇచ్చింది. 15 రోజుల్లో చెరకు బకాయిలు చెల్లించేలా చర్యలు చేపడతామని, లేకుంటే మిల్లుల నుంచి వడ్డీ వసూలు చేస్తామని తెలిపింది.


**రూ.1500 పెన్షన్, ఉచిత బస్సు ప్రయాణం**

అయోధ్యలో రామాయణ విశ్వవిద్యాలయం ఏర్పాటుచేయడంతోపాటు వచ్చే ఐదేళ్లలో మూడు కోట్ల కొత్త ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టోలో పేర్కొంది. రాణి లక్ష్మీబాయి యోజన కింద కాలేజీ విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, యువ శశక్తీకరణ్ యోజన కింద యువతకు (మిగతా 2లో..)

## హిజాబ్ వివాదం.. మూడు రోజులపాటు కర్ణాటకలో విద్యాసంస్థల బంద్



బెంగళూరు: రాష్ట్రంలో హిజాబ్ వివాదం హింసాత్మక ఘటనలకు దారితీయడంతో ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో స్కూళ్లు, కళాశాలలను మూడు రోజులపాటు మూసేస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్రంలో తిరిగి శాంతియుత వాతావరణం నెలకొనేందుకు అందరూ సహకరించాలని కోరారు.రాష్ట్రంలో గత కొంతకాలంగా హిజాబ్ వివాదం చెలరేగుతోంది. ముస్లిం విద్యార్థినులు హిజాబ్ ధరించి రావడాన్ని హిందూ విద్యార్థులు వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో చినిచినికి గాలివానగా మారిన వివాదం చివరికి హింసాత్మక ఘటనలకు దారితీసింది. శివమొగ్గలోని బాపూజీనగర్ ప్రభుత్వ ప్రీ-యూనివర్సిటీ కళాశాల పరిసర ప్రాంతాల్లో నిరసన తెలుపుతున్న విద్యార్థులను చెదరగొట్టేందుకు పోలీసులు మంగళవారం లాఠీ చార్జ్ చేశారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన పలువురు విద్యార్థులు జూనియర్ కళాశాల సమీపంలోని ప్రైవేటు బస్సులపై రాళ్లు రువ్వారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులు గాయపడినట్టు సమాచారం. దీంతో అప్రమత్తమైన పోలీసులు పరిస్థితి మరింత విషమించకుండా శివమొగ్గలో 144 సెక్షన్ విధించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా అదనపు పోలీసు బలగాలను మోహరించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హిజాబ్ ధరించిన విద్యార్థులు, కాషాయ కండువాలతో వచ్చిన విద్యార్థుల మధ్య మాటామాటా పెరిగింది. దీంతో ఒక గ్రూపుపై మరో గ్రూపు రాళ్లు రువ్వింది. ఈ ఘటన ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు.



## ఆసియాలో టాప్ కుబేరుడు.. అదానీ

(మొదటి పేజీ తరువాయి)

ముఖేష్ అంబానీని అధిగమించి ఆసియా కుబేర కిరీటాన్ని తన సొంతం చేసుకున్నారు. ఫిబ్రవరి 8న బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో వీరిద్దరి స్థానాలు మారాయి. బ్లూంబర్గ్ ప్రపంచ కుబేరులు 500 జాబితాలో ఫిబ్రవరి 8న మార్పులు జరిగాయి. ఇందులో గౌతమ్ అదానీ సంపద 88.50 బిలియన్ డాలర్లు ఉండగా ముకేశ్ అంబానీ సందప 87.90 బిలియన్ డాలర్లుగా ఉంది. ముకేశ్ కంటే అదాని సంపద 600 మిలియన్లు ఎక్కువగా నమోదైంది. దీంతో ఏషియాలోనే నంబర్ వన్ ధనవంతుడిగా అదానీ అవతరించారు. అంతకు ముందు ఈ స్థానం ముకేశ్ పేరిట ఉండేది. బ్లూంబర్గ్ ఇండెక్స్‌లో ప్రపంచ కుబేరుల జాబితాలో ఇప్పటి వరకు పదో స్థానంలో కొనసాగుతూ వచ్చిన ముఖేశ్ అంబానీ తాజాగా 11వ స్థానానికి పడిపోగా.. గౌతమ్ అదాని 11వ స్థానం నుంచి 10వ స్థానానికి చేరుకున్నారు. ఏడాది కాలంలో ముకేశ్ అంబానీ సంపద 2.07 బిలయిన్లు తరిగిపోగా.. అదానీ సంపద 12 బిలియన్లు పెరిగింది.

## బీజేపీకి సిగ్గుందా? : మమత బెనర్జీ

(మొదటి పేజీ తరువాయి)

యోగిని ఉద్దేశించి ప్రశ్నించారు. కోవిడ్ రెండో ప్రభంజనం సమయంలో గంగా నదిలో మృతదేహాలు తేలియాడినట్లు వచ్చిన వార్తా కథనాలను ప్రస్తావిస్తూ, గంగా మాతను మనం గౌరవిస్తామన్నారు. మీరేమో మృతదేహాలను గంగా నదిలోకి విసిరేశారన్నారు. వీటిలో చాలా మృతదేహాలు పశ్చిమ బెంగాల్‌కు కొట్టుకొచ్చాయని, వాటికి తాము గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించామని చెప్పారు. మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించడానికి మీ దగ్గర కట్టెలు లేవా? అని ప్రశ్నించారు. బీజేపీ మంగళవారం విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రస్తావిస్తూ, ఇది మేనిఫెస్టోయా? మనీఫెస్టోయా? ఎవరికి తెలుసునన్నారు. లఖింపూర్ ఖేరీ హింసాకాండపై బీజేపీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. "మీకేమైనా సిగ్గుందా? రైతులు నిరసన తెలుపుతున్నారు. మీ మంత్రి కొడుకు రైతులపై నుంచి వాహనాలను నడిపారు. కనీసం క్షమాపణ కోరండి" అని డిమాండ్ చేశారు.

## యూపీ ఎన్నికల మేనిఫెస్టో..

(మొదటి పేజీ తరువాయి)

2కోట్ల ట్యాబ్‌లు ఇస్తామని బీజేపీ వాగ్దానం చేసింది. 60 ఏళ్లు నిండిన మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, దివ్యాంగులు, వృద్ధులకు రూ.1500 పెన్షన్, మా అన్నపూర్ణ కేంటీన్ల ద్వారా రాయితీ భోజనం, హెూలీ, దిపావళికి పేదలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తామని హామీ ఇచ్చింది. లవ్ జిహాద్ చట్టంలో నిబంధనలు కఠినతరం చేస్తామని చెప్పింది. 10 ఏళ్ల జైలుశిక్ష, లక్ష రూపాయల వరకూ జరిమానా విధించేలా చట్టంలో మార్పులు తథ్యమని స్పష్టం చేసింది. దిగ్గజ గాయని లతా మంగేష్కర్ పేరిట ఆర్ట్స్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుచేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. కాగా, ఫిబ్రవరి 6నే మేనిఫెస్టో విడుదల చేయాల్సి ఉండగా.. లతా మంగేష్కర్ మృతి చెందడంతో వాయిదా పడింది. యూపీ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ ఫిబ్రవరి 10న జరగనుంది.

## దర్గాగా.. దందా..!

(మొదటి పేజీ తరువాయి)

బయలు దేరిన ద్విచక్ర వాహనాలు సాయంకాలం ముగిసే సరికి సరుకు రహస్య స్థావరాలకు చేరుకుంటారు. ఎవరు ఎక్కువ సేల్స్ చేస్తే వారికి బంపర్ ఆఫర్ పెట్టి నట్లు సమాచారం.

**అధికారులకు ముందే సమాచారం..**

ద్విచక్ర వాహనాలపై మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు జరిగే గుట్కా సరఫరా సంబంధిత వ్యక్తుల వివరాలు అధికారులకు మాత్రం గోప్యంగా ఉందన్న విషయం తెలుస్తోంది. ఆ మండలానికి సంబంధించిన వ్యక్తులు తమ వాహనం, వ్యక్తుల తాలుకా వివరాలు ఆకస్మీకంగా అధికారులకు ఎదురుపడితే తమకేమీ తెలియనట్లు ముఖం తప్పించుకునే కార్యక్రమాలను కూడా ముందస్తుగా సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి తనిఖీలపై పెరిగితే అంతకుముందే మారుమూల మండల ప్రాంతాల్లో దొరికే గుట్కా కాస్త తగ్గుముఖం పడుతోంది. వారం పది రోజుల దాక రూ.10, రూ.15 అమ్మిన గుట్కా పొట్లం ఇక్కసారిగా రెట్టింపు ధరలకు అమ్ముతున్నారు కిరాణ వ్యాపారులు, గత కొద్ది రోజుల క్రితం అధికారుల తనిఖీలు ఉన్నాయంటూ గుట్కా సరాఫరా లేదంటే గుట్కా ప్రియుల జేబులను గుల్ల చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మామూళ్ల మత్తులో మునిగిన పలువురు అధికారులు గుట్కా అక్రమ క్రయవిక్రయాలపై ఏ మాత్రం దృష్టి సారించలేకపోతున్నారు. అధికారుల్లో కొందరు తమకు కావాల్సిన ఇష్టమైన గుట్కా పొట్లాలకు సదరు ఏజెంట్ల ద్వారా ప్రత్యేకంగా కూడా తెప్పించుకుంటున్నట్లు సమాచారం. అధికారులే అక్రమ వ్యాపారులతో జతకడితే అక్రమ వ్యాపారం గుట్టురట్టు చేసే వారు ఎవరంటూ విమర్శలు వినిపిస్తున్నాయి.

## మంచు కొండలు కూలి.. ఏడుగురు జవాన్లు మృతి

(మొదటి పేజీ తరువాయి)

లేకపోయిందని ఆర్మీ తెలిపింది. ప్రాణాలతో సైనికులను కాపాడలేకపోయామని, చివరికి అమరులైన ఏడుగురు సైనికుల మృతదేహాలను ఘటనా స్థలం నుంచి వెలికి తీశామని ఇవాళ ఒక ప్రకటనలో పేర్కొంది. ఫార్మాలిటీలను పూర్తి చేసి.. మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగిస్తామని తెలిపింది.

**ప్రధాని మోడీ సంతాపం**

ఈ ఘటనలో మరణించిన సైనికుల కుటుంబాలకు ప్రధాని మోడీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంచు కొండలు విరిగిపడి.. ఏడుగురు భారత సైనికులు మరణించడం తనను ఎంతో బాధించిందని అన్నారు. ఈ వీర సైనికులు మన దేశానికి అందించిన అసాధారణ సేవలను ఎప్పటికీ మరువలేమని ప్రధాని ట్వీట్ చేశారు.

## భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు చేయూత

**జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి**



మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 8, ప్రజాపాలన : దివ్యాంగుల సాధికారత విభాగం పరిధిలోని భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మానసిక స్థైర్యం కల్పిస్తూ చేయూత - నివ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు రేఖాశ్యాంనాయక్, జాతీయ మేథో దివ్యాంగుల వ్యక్తుల సాధికారత సంస్థ ప్రతినిధి సమ్మయ్యతో కలిసి 45 మంది దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఎ.డి.ఐ.పి. పథకం ద్వారా బోధన, అభ్యాసన సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భవిత కేంద్రాలు, సమ్మిళిత విద్య రిసోర్స్ పర్సన్లు, తల్లిదండ్రుల పాత్ర అభినందనీయమని అన్నారు. ఎన్.హెచ్.ఎఫ్.డి.సి. ద్వారా స్వయం ఉపాధి రుణాలు కేటాయించడం జరుగుతుందని, అర్హత గల వారిని గుర్తించి మంజూరు చేయాలని సిఫారసు చేయాలని, అర్హత గల వారు ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు.

**జిల్లా స్థాయి రోల్ ప్లే విజేతలకు ధృవపత్రాలు**

అనంతరం జిల్లా స్థాయి రోల్ పోటీలలో విజేతలైన విద్యార్థినీ, విద్యార్థులకు నగదు బహుమతితో పాటు ధృవపత్రాలు పంపిణీ చేశారు. జిల్లాలోని ముత్యాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రథమ బహుమతి, జన్నారం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు ద్వితీయ బహుమతి, రేచిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తృతీయ బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, జిల్లా కో-ఆర్డినేటర్ కె. చౌదరి, సమన్వయకర్తలు, సప్తర్అలీఖాన్, శ్రీనివాస్, పద్మజ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బోనకల్ మండల కేంద్రంలో కోటి సంతకాల ఉద్యమం చేపట్టిన మండల బిజెపి నాయకులు



బోనకల్, ఫిబ్రవరి 8 ప్రజా పాలన ప్రతినిధి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మరియు భారతీయ జనతా పార్టీ యువ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాష్ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ , బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత్ ఉపేందర్ గౌడ్ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోటి సంతకాల ఉద్యమం కార్యక్రమం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశురామ ఆధ్వర్యంలో నిరుద్యోగులు ని కలిసి సంతకాల సేకరణ కార్యక్రమం చెప్పటటం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి జంపాల రవి , ఎన్ఆర్ఐ బిజెపి యువనేత బి పి నాయక్, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మరీదు పరశురాముడు ముఖ్య అతిధులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు కాలసాని పరశురామ మాట్లాడుతూ నిరుద్యోగుల పట్ల తెలంగాణ ప్రభుత్వం, కేసీఆర్ అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరుద్యోగుల పై జరుగుతున్న అన్యాయాల్ని తెలియజేస్తూ , తెలంగాణ రాష్టంలో నియంత పాలన కొనసాగుతుందని మండిపడ్డారు.తెలంగాణ రాష్టం లో నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తోందని నిజంగా నిరుద్యోగుల పట్ల మీకు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని, 2019 ఎన్నికల్లో నిరుద్యోగులు కు ఇచ్చిన హామీలో బాగముగా నిరుద్యోగ భృతి 3116/- రూపాయలు పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా కార్యకర్తలు నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

## మోదీ వ్యాఖ్యలపై హరీష్ రావు ఘాటు విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

2004లోనే తెలంగాణ ఇచ్చి ఉంటే అంత మంది చనిపోయేవారా అని నిలదీశారు. ఏడేళ్లయినా విభజన హామీలు ఎందుకు నెరవేర్చలేదని దుయ్యబట్టారు. రాష్ట్ర బీజేపీ నేతలు ఇప్పటికైనా కళ్లు తెరవాలని, తెలంగాణపై ఇంత చిన్నచూపు ఎందుకు అని మండిపడ్డారు. ఉత్తర భారతానికి ఒకనీతి, దక్షిణ భారతానికి ఒక నీతా? అని బీజేపీపై నిప్పులు చెరిగారు. చదవండి: ఏపీ విభజనపై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలుకాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ హడావుడిగా విభజించిందంటూ ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రాజ్యసభలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల విభజనపై ప్రధాని మోదీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉమ్మడి ఏపీకి కాంగ్రెస్ అన్యాయం చేసిందంటూ విమర్శించారు. తెలంగాణకు తాము ఎప్పుడూ వ్యతిరేకం కాదని.. కానీ కాంగ్రెస్ అధికార గర్వం వల్ల ఏపీ-తెలంగాణ ఇంకా సమస్యలు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య విభజన సామరస్య పద్ధతిలో జరగాల్సి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. విభజన చేసిన రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిందని, తెలంగాణ ఇచ్చినా కాంగ్రెస్‌ను ఉభయ రాష్ట్రాల ప్రజలు నమ్మలేదని అన్నారు.

## ముచ్చింతల బ్యాక్ స్టెప్ పై చర్చోపచర్చలు..!

హైదరాబాద్, ఫిబ్రవరి 8, :ముచ్చింతల్ కు కేసీఆర్ ఎందుకు వెళ్లలేదు? కేసీఆరే వెళ్లనన్నారా? అలా అయితే వెళ్లడం లేదని డైరెక్టుగా చెప్పొచ్చు కదా. తాను డైరెక్ట్ మనిషినని డొంక తిరుగుళ్లు ఉండవని ఆయనే చెప్పారు కదా. జ్వరం వచ్చిందని, నలతగా ఉందని లీకులివ్వడం దేనికి? వాటి మీద సోషల్ మీడియాలో వచ్చే కామెంట్లకు జడిసి, ప్రజలేమనుకుంటారోనన్న ఫీలింగ్ లో... ప్రధాని ప్రైవేట్ కార్యక్రమానికి హాజరు కావాల్సిన అవసరం లేదంటూ ఎవరికీ అర్థం కాని పిల్లిమొగ్గలెయ్యడం దేనికి? ఇందులో ఏదో మతలబున్నట్టు కనిపించడం లేదూ? సరే.. ఇక వెళ్తానన్న కేసీఆర్ వెళ్లకపోవడానికి అవతలి వైపు నుంచి ఏమైనా ఆబ్జెక్షన్ వచ్చిందా..? కరెక్ట్.. అదే నిజం, అందులోనే అసలు నిజం ఉందంటున్నారు రాజకీయ పరిశీలకులు. కేసీఆర్ వెళ్లకపోవడం కాదు... ప్రధాని మోడీనే కేసీఆర్ ను రావద్దన్నారన్న లోగుట్టు ఇప్పుడిప్పుడే లీకవుతోంది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నవారి విషయంలో, క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నవారి విషయంలో ప్రధాని మోడీ ఎంత నిక్కచ్చిగా ఉంటారో జనమంతా ప్రత్యేకంగా చెప్పుకుంటారు. అదే విషయాన్ని మోడీ గజ్వేల్ లో పర్యటించినప్పుడు కేసీఆర్ బహిరంగంగా చెప్పి మోడీని తెగ పొగిడారు. ఇలాంటి బ్యాక్ డ్రాప్ లో ప్రధానితో వేదికను పంచుకోవాల్సిన కేసీఆర్ ను ప్రధానమంత్రి కార్యాలయమే వారించిందని పొలిటికల్ సర్కిల్స్ లో ఇంటర్నల్ టాక్ తీవ్రంగా చక్కర్లు కొడుతోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే పలు క్రిమినల్ కేసుల విచారణను ఎదుర్కొంటున్నారు. అవింకా కొలిక్కి రాలేదు. విచారణ దశలోనే ఉన్నాయి. ఎమ్మెల్యేలకు ఉండే వెసులుబాటు ఉపయోగించుకొని పాస్ పోర్టు స్కామ్ కు పాల్పడ్డట్టు ఆరోపణలున్నాయి. ఆ విషయాన్ని అప్పుడప్పుడూ రేవంత్ రెడ్డి, బండి సంజయ్ లాంటి ఫైర్ ఉన్న నాయకులు అప్పుడప్పుడూ ప్రజలకు గుర్తు చేస్తూంటారు. ప్రధాని ఈ విషయంలో చాలా క్లియర్ కట్ ఒపీనియన్ తో ఉన్నారు కాబట్టే.. ఆయన కార్యాలయం నుంచి కేసీఆర్ కు రావద్దన్న సమాచారం ఉందంటున్నారు తెలంగాణ రాజకీయ విమర్శకులు. మరోవైపు.. కేసీఆర్ మీద, ఆయన పరిపాలనా శైలి మీద తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్న తీన్మార్ మల్లన్న కూడా కేసీఆర్ ముచ్చింతల్ రాకుండా ఉండడానికి మరో కారణమన్న అభిప్రా?యాలు కూడా వినిపిస్తున్నాయి. ముచ్చింతల్ లో ప్రధానికి స్వాగతం పలికే కమిటీలో తీన్మార్ మల్లన్నకు చోటు కల్పించినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. బీజేపీ రాష్ట్ర నేతలు తీన్మార్ మల్లన్నను ఆ కమిటీలో చాలా వ్యూహాత్మకంగానే పెట్టారంటున్నారు. బడ్జెట్ రోజున కూడా సోషల్ మీడియాను కాలబెడతామని, అదీ ఒక జర్నలిజమేనా అనీ, నువ్వొక జర్నలిస్టువా అంటూ పలు సంస్థల మీద, కొందరు జర్నలిస్టుల మీద కూడా కేసీఆర్ డైరెక్టుగా విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో తీన్మార్ మల్లన్న ఫ్యాక్టర్ కూడా కేసీఆర్ ను ముచ్చింతల్ రాకుండా చేసిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. సో... బీజేపీ అధినాయకత్వం సైలెంట్ గా ఇచ్చిన కౌంటర్ తో కేసీఆర్ అండ్ టీమ్ మైండ్ బ్లాంక్ అయిందంటున్నారు రాజకీయ నిపుణులు. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ఇంటెలిజెన్స్ అధికారుల ద్వారా అందుకున్న సమాచారంతో అసలు కేసీఆర్ కు నిజంగానే జ్వరమొచ్చిందంటూ ఛలోక్తులు విసురుతున్నారు రాజకీయ పరిశీలకులు. సో... కేసీఆర్ దుమ్మా కొట్టడం కాదు.. దుమ్మా కొట్టేలా డ్రామా నడిచిందన్న విషయం క్లియర్ గా అర్థం చేసుకోవచ్చన్న కామెంట్లు వినిపిస్తున్నాయి.

## మధిరలో వైభవంగా రథసప్తమి వేడుకలు



మధిర: ఫిబ్రవరి 8 ప్రజా పాలన ప్రతినిధిమధిర వర్తక సంగం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం నాడురథసప్తమి వేడుకల్లో భాగంగా మధిర శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారు ఈ రోజున రథసప్తమి సందర్భంగా స్వామివారు ఏడు వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చారు మధిర పట్టణ పురవీధుల్లో ఈ ఏడు వాహనాలపై స్వామివారిని ఊరేగింపుగా ప్రజలకు కనువిందుగా చూసే విధంగా వాహనాలపై స్వామి వారు దర్శనమిచ్చారు భక్తులు అందరూ కోలాట డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపును ఘనంగా నిర్వహించారు వాహనంపై ఊరేగుతూ.. భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ కార్యక్రమంలోదేవాలయ కమిటీ అధ్యక్షుడు వేముల తిరుపతిరావు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అధ్యక్షుడు కపిలవాయి జగన్ మోహన్ రావు, వేముల ఆంజనేయులు,డోకి పర్తి సత్యంబాబు, మిరియాల కాశీ విశ్వేశ్వర రావు,కొల్లా రామకృష్ణ, రమేష్, నరసింహారావు, వేచ్చా శ్రీనివాసరావు తదితర దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

## చేతి బోరును ప్రారంభించిన జడ్పీ చైర్మెన్ లింగాల




బోనకల్, ఫిబ్రవరి 8 ప్రజా పాలన ప్రతినిధి:హెూప్ చారిటబుల్ సొసైటీ ద్వారా బోనకల్ మండలం రాపల్లి గ్రామంలో బిసి కాలనీ నందు త్రాగునీటి కొరకు గ్రామంలో చేతి బోర్లు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా వేసిన చేతి బోరు ను ప్రారంభించారు.అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మరియు చారిటబుల్ సొసైటీ వారికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందడపు తిరుమలరావు, మండల తెరాస అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, రైతు బంధు సమితి మండల కన్వీనర్ వేమూరి ప్రసాద్ మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ,గద్దల వెంకటేశ్వర్లు,చారిటబుల్ సొసైటీ సంస్థ ప్రతినిధులు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రజలకు అనుకూలంగా ఉంది:పిల్లల డాక్టర్ టి.ఆనంద్



వికారాబాద్ బ్యూరో 08 ఫిబ్రవరి ప్రజాపాలన : భారత రాజ్యాంగం ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ రచించారని పిల్లల వైద్య నిపుణులు టి.ఆనంద్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని క్లబ్ లో భారత జ్యాంగం మార్చాలని సిఎం కేసీఆర్ వ్యాఖ్యలు తీవ్రంగా ఖండనార్హమని వివిధ సంఘాల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం మార్పు అంత సులభమైన మార్గం కాదని పేర్కొన్నారు. అన్ని సామాజిక వర్గాల ఆర్థిక అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన ప్రతి అవకాశాన్ని ప్రజలకు ఉపయోగపడేలా విధంగా వినియోగించుకోవాలన్నారు. వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఒక కమిటీని నిరమించాలని కోరారు. నిమ్న జాతి వర్గాల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ద్యోగాలు పొందేందుకు ప్రతి సామాజిక వర్గం అభ్యర్థి అర్హుడుగా ఉండాలని కోరారు. అగ్ర వర్ణాల అభ్యర్థులకే ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశాలు మెండుగా లభిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు ఉన్నా కూడా అగ్ర వర్ణాల వారికే ఉద్యోగ అవకాశాలు లభించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు, వివిధ పార్టీల ప్రముఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ సి పి బాలకృష్ణ రెడ్డి క్యాలెండర్ ఆవిష్కరించారు



ఇబ్రహీంపట్న ఫిబ్రవరి 8 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలిస్ స్టేషన్ లో ఐన్యూస్ చానేల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఇబ్రహీంపట్నం ఏసీపీ బాలా కృష్ణా రెడ్డి , మహేశ్వరం సీఐ మదుసుదన్ , మహేశ్వరం ఐన్యూస్ ప్రతినిధి రాఘవేందర్ చారి , అడ్వకేట్ అశోక్ , పలువురు జర్నలిస్ట్ లు టిఆర్ఎస్ నాయకులు కర్రోల్ల చంద్రయ్య , మునగాపాటి నవిన్ , ఆలయ చేర్మేన్ నిమ్మగుడెం, సుధీర్ గౌడ్ రవి కూమర్ , పాల్గోన్నారు...

## చిర్ల చొరవతో ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెర...



ఆత్రేయపురం,(ప్రజాపాలన ప్రతినిధి):ఆత్రేయపురం మండలంలోని ఆత్రేయపురం కల్లు గీత కార్మికుల సొసైటీ సభ్యులైన ఆత్రేయపురం, ఉచ్చిలి, వసంతవాడ గ్రామాలకు చెందిన కల్లు గీత కార్మికులు ఎన్నో ఏళ్ళుగా వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పిస్తూనే ఉన్నారు. వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ విప్ మరియు చిర్ల జగ్గిరెడ్డి దీనిపై చొరవ తీసుకుని అధికారులతో మాట్లాడి సొసైటీ సభ్యులైన మార్గాన పెద్దిరాజు, కారంకి సత్యనారాయణ, గుడాల సత్యనారాయణ, మట్టా సూరిబాబు, మిద్దె ప్రసాద్, కారంకి నాగేశ్వరరావు, కారంకి గంగాచలం, కారంకి ప్రసాద్ తదితర 99 మందికి కల్లు గీత కార్మికులు గుర్తింపు కార్డులు మంజూరు చేయించారు.సదరు కార్డులను వసంతవాడ గ్రామంలోని వినాయకుడి గుడి వద్ద సంఘ సభ్యులు సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరావు, శ్రీనుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి చేతులమీదుగా అందచేశారు. ఈ సందర్భంగా గుడివద్ద అన్నసమారాధన నిర్వహించారు.

## మార్చి,2023 నాటికి రాజమండ్రి లో 100 పడకల ఇ.ఎస్.ఐ ఆస్పత్రి పూర్తి




రాజమహేంద్రవరం ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక ఇ.ఎస్.ఐ. ఆస్పత్రి నిర్మాణం 2023 నాటికి పూర్తి అవుతుందని కేంద్ర కార్మిక శాఖ , ఉపాధి శాఖ సహాయ మంత్రి రామేశ్వర తేలి తెలిపారు. రాజమహేంద్రవరం ఇ.ఎస్.ఐ. విషయమై రాజమండ్రి పార్లమెంటు సభ్యులు మార్గాని భరత్ రామ్ అడిగిన ప్రశ్నలకు లోక్‌సభ లో కేంద్ర మంత్రి సమాధానం చెబుతూ ప్రస్తుతం రాజమహేంద్రవరంలో 50 పడకల ,ఈ ఎస్ ఐ ఆస్పత్రి ఉందని,జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, జనరల్ సర్జరీ, అనస్థీషియా, డెంటల్, ఫిజియోథెరపీ, ఆయుష్ (ఆయుర్వేద మరియు హెూమియో), ప్రాథమిక ప్రయోగశాల, (ఈ సి జి) మరియు ఎక్స్ రే సేవలు వంటి సౌకర్యాలతో పని చేస్తోందని వివరించారు.ఈ ఎస్ ఐ కార్పొరేషన్ పునర్నిర్మాణ పనిని సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ ( సి బి డబ్ల్యు డి )కి అప్పగించారని, రూ.97.97 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి ని మార్చి, 2023 నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర మంత్రి తెలిపారు.


## నిరుద్యోగుల పొట్టకొట్టే జీవోను ఉపసంహ రించుకోవాలి

### :నరసరావుపేట తెలుగు యువత నాయకులు



నరసరావుపేట.ప్రజాపాలన : నిరుద్యోగుల పొట్టకొట్టే ఉద్యోగుల పదవి విరమణ వయసు పెంపు జీవోను తక్షణమే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేదంటే నిరుద్యోగుల పక్షాన పోరాటం తీవ్రతరం చేస్తామని నరసరావుపేట తెలుగు యువత నాయకులు హెచ్చరించారు. డిమాండ్ల సాధనకు ఈ నెల 10న కలెక్టరేట్ వద్ద జరగనున్న భారీ నిరసనకు నిరుద్యోగులు అందరూ స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలుగు యువత నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో ఆరు లక్షల మందికి నిరుద్యోగ భృతి ఇస్తే జగన్ అధికారంలోకి వచ్చాక దానిని రద్దు చేసి నిరుద్యోగులకు ద్రోహం చేశారన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచడం వల్ల అటు నిరుద్యోగులకు,ఉద్యోగులను ఇటు ఉద్యోగులకు రిటైర్మెంట్ ప్రయోజనాలు ఎగ్గొట్టే దురాలోచనతో జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 14341 పోలీసు ఉద్యోగాలు ఖాళీగా ఉంటే కేవలం 450 పోస్టులు మాత్రమే జాబ్ క్యాలెండర్ లో ప్రకటించారన్నారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్లుగా 2.30 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ ఊదరగొట్టిన జగన్ అధికారంలోకి వచ్చాక యువతను నట్టేట ముంచారని విమర్శించారు. ఈ సమావేశంలో తెలుగు యువత నాయకులు పోనుగోటి శ్రీను,చింత గంగయ్య, మొహ్మద్ రఫీ,మెడబలిమి నవీన్,శాఖమురి మారుతి,షేక్ నాగూర్,సయ్యద్ బాషా,అల్లబక్షు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెటర్ రషీద్ కు శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట. ప్రజా పాలన :అండర్ 19 ప్రపంచ వరల్డ్ కప్ పోటీల్లో టీమ్ ఇండియా తరఫున మన నరసరావుపేట నియోజకవర్గానికి చెందిన షేక్ రషీద్ టీమిండియా వైస్ కెప్టెన్ గా ఉండటమే కాకుండా సెమీ ఫైనల్స్ ఫైనల్స్ నందు జట్టులో కీలకంగా ఆడి టీమిండియాను గెలిపించాడు.ఆటలో ప్రత్యేకతను ప్రదర్శించి ఇండియా గెలుపులో విశేష కృషి చేసిన రషీద్ కు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు నరసరావుపేట నియోజకవర్గ వైస్సార్సీపీ శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.ఇండియాకు వచ్చిన తర్వాత పార్టీ కార్యాలయానికి ఆహ్వానించి క్రికెటర్ రషీద్ ను ఘనంగా సత్కరించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై వాడీ వేడి చర్చ

దేశంలో రాజ్యాంగం గురించి వాడి, వేడిగా రాజకీయ వర్గాలలో చర్చ మొదలైనది. మొదటగా రాజ్యాంగాన్ని మార్చవలసిన అవసరం ఉన్నదని తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు పేర్కొనడం రాజకీయ ప్రత్యర్థుల నుండి తీవ్రమైన స్పందనను ఆకర్షించింది. కాకతాళీయంగా ఆమరుసటి రోజుననే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ప్రస్తావించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా, ఎటువంటి అభిప్రాయాలనైనా శాంతియుతంగా వ్యక్తం చేయవచ్చు. వాటి గురించి సమాలోచనలు జరుపవచ్చు. రాజ్యాంగం కూడా అందుకు మినహాయింపు కాదు. స్వయంగా రాజ్యాంగం రచించిన డా. బిఆర్ అంబేడ్కర్ ఈరాజ్యాంగం ఆశించిన విధంగా సామాజిక న్యాయం కలిగించడానికి దోహదపడని పక్షంలో దానిని విసిరి వేయమని సూచించారు. ఏ దేశంలో అయినా రాజ్యాంగం ఆ దేశపు సామాజిక, నాగరిక, రాజకీయ, ఆధ్యాత్మిక విలువలకు ప్రతిరూపంగా ఉంటుంది. ఆ విలువలను పెంపొందించే బాధ్యత పరిపాలకులపై ఉంటుంది. అంతేగాని రాజ్యాంగం ద్వారా అటువంటి విలువలు ఏర్పడవు. ఉదాహరణకు బ్రిటన్‌కు లిఖితపూర్వక రాజ్యాంగమే లేదు. అంతమాత్రం చేత రాజ్యాంగ విలువలు లేని దేశం కాదు అది. కరోనా మహమ్మారి సమయంలో ప్రధాని బోరిస్ జాన్సన్ తన ఇంట్లో విందు చేసుకున్నారని వచ్చిన ఆరోపణలపై స్వయంగా అక్కడి పోలీసులు దర్యాప్తు చేపట్టడం గమనార్హం. మన దేశంలో ఒక ప్రధాని, ముఖ్యమంత్రిలపై సాధారణ పోలీసులు దర్యాప్తు చేయగలరా? అమెరికా రాజ్యాంగం కూడా చాలా చిన్నదే. అయితే దానికి చాలా అరుదుగా సవరణలు చేస్తుంటారు. ప్రపంచంలో మరెవ్వరికీలేని అతి పెద్ద రాజ్యాంగం ఏర్పర్చుకున్నా బహుశా మనం చేసినన్ని సవరణలు మరెవ్వరు చేసి ఉండరు. అంతమాత్రం చేత రాజ్యాంగంలో మార్పులు సూచించడం, మార్చాలని అనడం 'దేశ ద్రోహం' కానేరదు. భారతీయ విలువలను ఇనుమడింపలేదని అంటూ పలు సందర్భాలలో విమర్శలు చేశారు కూడా.రాజ్యాంగం మంచి చెడుల గురించి నేను మాట్లాడను. ఎందుకంటే అమలు చేయడానికి మనం ఎంచుకునే వాళ్లను బట్టి మంచి రాజ్యాంగం చెడుగా మారిపోవచ్చు. అమలు చేసే వాళ్లను బట్టే చెడు రాజ్యాంగం కూడా మంచిగా మారిపోవచ్చు' అని రాజ్యాంగ సభలో తన ముగింపు ప్రసంగంలో డా. అంబేడ్కర్ పేర్కొనడం ఈ సందర్భంగా ప్రాధాన్యత సంతరింప చేసుకొంది.ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో రాజకీయ ఆవేశాలను పక్కన ఉంచితే, కేంద్ర, రాష్ట్ర సంబంధాల గురించి మరోసారి ప్రముఖంగా ప్రస్తావన రావడం గమనార్హం. కేంద్రంలో, రాష్ట్రాలలో కాంగ్రెస్ ఆధిపత్యం కొనసాగినంత కాలం ఈ అంశం పెద్దగా ప్రస్తావనకు రాలేదు. కానీ విభిన్న రాజకీయ పార్టీలు కేంద్రం, రాష్ట్రాలలో అధికారంలో ఉంటున్న సమయంలో, ముఖ్యం గా 1971 తర్వాత కేంద్ర-రాష్ట్ర సంబంధాలు, అధికార పరిధిపై తీవ్రమైన చర్చలు జరుగుతున్నాయి. ఈ సమస్యను జాతీయ స్థాయిలో ప్రముఖంగా లేవనెత్తి 'కేంద్రం ఒక మిథ్య' అనే తీవ్రమైన పదజాలాన్ని టిడిపి వ్యవస్థాపకుడు ఎన్‌టి రామారావు ఉపయోగించారు. గవర్నర్లు కేంద్రానికి ఏజెంట్లవలే వ్యవహరిస్తున్నారని అంటూ ఆ వ్యవస్థ ఎందుకని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో బిజెపితో సహా దాదాపు అన్ని ఇతర పార్టీలు ఇటువంటి ప్రశ్నలు లేవనెత్తాయి. రాజ్యాంగంలోని మొట్టమొదటి ఆర్టికల్ భారతదేశాన్ని 'యూనియన్ ఆఫ్ స్టేట్స్' అని పిలుస్తుంది. ఇక్కడ ఆర్టికల్ 1 ఏమి చెబుతోంది?: భారతదేశం, అంటే భారత్, రాష్ట్రాల యూనియన్‌గా ఉంటుంది. భారత దేశం పాక్షిక-సమాఖ్య ప్రభుత్వాన్ని కలిగి ఉంది. ఉమ్మడి జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలకు బాధ్యత వహించే దేశం మొత్తానికి ప్రభుత్వం. రాష్ట్రాల రోజువారీ పాలనను సవివరంగా చూసుకునే రాష్ట్రాల మధ్య పరిపాలించే అధికారం విభజించబడింది. అయితే రాష్ట్ర ప్రభుత్వాల కంటే కేంద్ర ప్రభుత్వానికి ఎక్కువ అధికారాలు ఉన్నాయి.రాజ్యాంగ నిపుణుడు సుభాష్ కశ్యప్ ఒక సందర్భంలో, రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగంలో 'యూనియన్ ఆఫ్ స్టేట్స్' అనే పదాన్ని ఉద్దేశపూర్వకంగానే ఉంచినట్లు చాలాస్పష్టంగా చెప్పారు. తద్వారా రెండు ప్రభుత్వాలు-యూనియన్, రాష్ట్రాల మధ్య సంబంధం అసమానమైనది కాదు. ఈ సందర్భంగా మరో అంశాన్ని గుర్తెరగాలి. మన రాజ్యాంగాన్ని దేశ విభజన జరిగిన ఆందోళనకరమైన పరిస్థితులలో రచించారు. అంతకు ముందు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న నాయకులు దాదాపు అందరూ -మహాత్మాగాంధీ నుండి రాజేంద్ర ప్రసాద్, సర్దార్ పటేల్‌ల వరకు గ్రామ స్వరాజ్, పంచాయత్ రాజ్ సంస్థలకు పాలనలో కీలక పాత్ర ఉండాలని చెబుతూ వచ్చారు.దేశ విభజన సమయంలో పెద్ద ఎత్తున రక్తపాతం జరగడం, లక్షలాది మంది పౌరులు హత్యకు గురికావడం, మరోవంక కాశ్మీర్‌లో పాకిస్థాన్ దండెత్తి కొన్ని భూభాగాలను ఆక్రమించుకోవడం వంటి పరిస్థితులలో దేశ సమగ్రత, రక్షణ అంశాలు ప్రాధాన్యత సంతరించుకొని, బలమైన కేంద్రం ఉండే విధంగా రాజ్యాంగం రూపొందించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ వంటి వారు లేవనెత్తిన పలు అభ్యంతరాలను తర్వాత మార్చుకొందాం అంటూ జవహర్ లాల్ నెహ్రూ దాట వేశారు. అయితే గత 70 ఏళ్లుగా కేంద్రంలో ఎవ్వరు అధికారంలో ఉన్నప్పటికీ 'సహకార సమాఖ్య' స్వరూపానికి తూట్లు పొడుస్తూ వస్తున్నారు. ముఖ్యంగా ఇందిరా గాంధీ హయాం నుండి గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ ఏజెంట్లుగా మారు తూ, వివాదాలకు కేంద్ర బిందువు అవుతున్నా రు. కేంద్రంలో అధికారంలో ఉన్నవారు రాజ్యాంగ సంప్రదాయాలకు తిలోదకాలిస్తూ ఎక్కువగా అధికార కేంద్రీకరణకు ప్రయత్నం చేస్తూ, రాష్ట్రాల ఆర్థిక వనరులను, అధికారాలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతూ వస్తున్నాయి. ఈ విషయమై గతంలో బిజెపి సహితం పలు సందర్భాలలో తన తీర్మానాలలో ఆందోళన వ్యక్తం చేస్తూ, రాష్ట్రాల వనరులు, అధికారాల పరిధి గురించి ప్రస్తావించింది. ఉదాహరణకు జిఎస్‌టి ని స్వాతంత్ర్యం అనంతరం తీసుకొచ్చిన అతిపెద్ద పన్నుల సంస్కరణగా పేర్కొంటున్నారు. కానీ అది రాష్ట్రాల ఆర్థిక వనరులను, నిర్ణయాధికారాలను నిర్వీర్యం చేసేందుకే దారితీస్తుంది.రాష్ట్రాలలో విస్తృతమైన వాణిజ్య పన్నుల విభాగాలు ఉన్నాయి. ఇప్పుడు అవి పని లేకుండా ఉండిపోయాయి. కేంద్రానికి అటువంటి వ్యవస్థ లేదు. దానితో అన్ని పనులను ప్రైవేట్ వారితో జరిపిస్తున్నారు. దానితో లెక్కలేనన్ని అక్రమాలకు ఆస్కారం ఏర్పడుతున్నది. 'భిన్నత్వంలో ఏకత్వం' భారత దేశపు బలంగా, విలక్షణమైన సంస్కృతిగా మనం గర్వంగా చెప్పుకొంటుంటాము. దీని కారణంగానే వేయి సంవత్సరాల పాటు విదేశీయుల పాలనలో మగ్గినా మనం మన మౌలిక విలువలను కోల్పోలేదు. కేంద్రం రాష్ట్రాలు సహకార స్ఫూర్తితో, కలిసి ప్రయాణం సాగించాలి.

## పోలీస్ శాఖలో 317 పరేషాన్

హైదరాబాద్, ఫిబ్రవరి 8, :భాగ్యనగరంలో పోలీసులకు కొత్త సమస్య వచ్చిందా? సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలోనూ ఖాకీలకు తిప్పలు తప్పడం లేదా? జీవో 317ను తలుచుకుని ఇన్‌స్పెక్టర్లు.. పోలీస్ బాస్‌లు ఎందుకు ఉలిక్కి పడుతున్నారు? ఇంతకీ ఖాకీలకు వచ్చిన పరేషాన్ ఏంటి?జీవో 317 సెగ పోలీసులను కూడా తాకింది. కాకపోతే అది నిరసన రూపంలో కాదు. ఆ జీవో ద్వారా భాగ్యనగరానికి వచ్చిన ఎస్సైల ద్వారా. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో దాదాపు 400మంది ఎస్సైలు కొత్తగా వచ్చారు. వీళ్లంతా డిపార్ట్‌మెంట్‌కు కొత్త కాదు. రాజధాని మినహా మిగతా ప్రాంతాల్లో ఎస్సైలుగా పనిచేస్తున్నవారే. కాకపోతే మూడు కీలక కమిషనరేట్ల పరిధిలో పనిచేయడం మాత్రం వారికి కొత్తే. ఇలా ఒకేసారి వచ్చిన 400 మంది ఎస్సైలతో ఉన్నతాధికారులకు పెద్ద చిక్కొచ్చి పడిందటసమస్యలతో పోలీస్ స్టేషన్ గడప తొక్కిన వారితో ఎంత ఫ్రెండ్లీగా ఉంటారో.. కరుడు గట్టిన నేరస్థులతో అంతే కఠినంగా వ్యవహరిస్తారు పోలీసులు. కాకపోతే జిల్లాలో పోలీసుల పనితీరుకు.. హైదరాబాద్‌లో పనిచేయడానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. ప్రజల జీవన విధానం.. నేరాల తీరే దానికి కారణం. జీవో 317 ద్వారా వచ్చిన ఎస్సైలకు ఈ తేడా తెలియక తికమక పడుతున్నారు. ఛార్జ్ తీసుకున్నవారిలో చాలామంది హైదరాబాద్‌కు కొత్త. ఛార్జ్ తీసుకున్న పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైం రేట్ ఎలా ఉంటుందో.. జనాల రియాక్షన్.. జీవన శైలి తెలియదట. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజలు పోలీసులపై దురుసుగా ప్రవర్తిస్తారు. కొన్ని సందర్భాలలో ప్రజలు మూకుమ్మడిగా పోలీసుల మీదకు వస్తారు. అలాంటి సందర్భాలలో చిన్నపాటి టెక్నిక్‌తో లా అండ్ ఆర్డర్‌ను కంట్రోల్‌లోకి తీసుకొస్తారు సిటీ పోలీసులు. వీటిపై జీవో317పై వచ్చిన ఎస్సైలకు అవగాహన లేదు.ప్రతి సర్కిల్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ ఒక్కరే పాత అధికారి. ఆయన కింద పనిచేసే ఎస్సైలంతా జిల్లాల నుంచి వచ్చిన వారే. పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారితో జిల్లాల్లో మాట్లాడినట్టు మాట్లాడటం వల్ల కొత్త సమస్యలు వస్తున్నాయట. స్థానికులతో ఉన్న రిలేషన్స్ దెబ్బతింటున్నట్టు కొందరు ఖాకీలు వాపోతున్నారట. దీంతో 317 జీవోపై నగరానికి వచ్చిన ఎస్సైలకు పనినేర్పించే పనిలో పడ్డారట ఇన్‌స్పెక్టర్లు. సిటీలో అకస్మాతుగా వచ్చే సమస్యల దగ్గర నుంచి పిఎస్ లకు వచ్చే వారితో మాట్లాడే తీరుపై క్లాస్ తీసుకుంటున్నారట. ఇన్‌స్పెక్టర్లు చెప్పిన తర్వాత అర్థం చేసుకున్నవాళ్లు చేసుకుంటున్నారు.. లేనివాళ్లు డ్యూటీలో ఇబ్బంది పడుతున్నట్టు తెలుస్తోంది.సార్ ఇలా చేయండి అని కానిస్టేబుళ్లు ఎస్సైలకు చెప్పలేరు. అలాగని.. ప్రతి సమస్యను ఎస్సైలు ఇన్‌స్పెక్టర్ల దగ్గరకు తీసుకెళ్లలేరు. బాధితులు.. పరిచయస్తులు పదేపదే ఇన్‌స్పెక్టర్ల దగ్గరకు వెళ్లే వెసులుబాటు ఉండదు. దాంతో సమస్యను ఎలా డీల్ చేయాలో తెలియక ఇబ్బంది పడుతున్నారట స్థానికంగా ఉండే పోలీస్ బాస్‌లు. ఇటీవల కాలంలో జరిగిన కొన్ని ఘటనలపై డిపార్ట్‌మెంట్‌లోనే ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. అవి పోలీస్ ఉన్నతాధికారుల వరకు వెళ్లినట్టు సమాచారం. దీంతో ఈ సమస్యకు ఒక పరిష్కారం కనుగొనే పనిలో ఉన్నారట బాస్‌లు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో జీవో 317పై వచ్చిన ఎస్సైలకు ఓరియంటేషన్ క్లాస్‌లు తీసుకోవాలనే ఆలోచన చేస్తున్నారట. ఇప్పటికే కొందరికి పోలీస్ ఉన్నతాధికారులు తమదైన శైలిలో తలంటినట్టు తెలుస్తోంది. మరి.. ఈ సమస్యను ఎప్పటిలోగా ఖాకీలు అధిగమిస్తారో చూడాలి.

## టిప్పర్, సుమో ఢీకొనడంతో చెలరేగిన మంటలు...డ్రైవర్ సజీవదహనం

చిత్తూరు, :చిత్తూరు జిల్లాలోని పలమనేరు మండలం గొల్లపల్లి వద్ద కుప్పం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు సజీవదహనం అయ్యారు. టిప్పర్, సుమో పరస్పరం ఢీకొనడంతో రెండు వాహనాల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో సుమో డ్రైవర్ వాహనంలో ఇరుక్కొని మంటల్లో సజీవ దహనమయ్యాడు. టిప్పర్ డ్రైవర్ పరారయ్యాడు. సుమోలో ఒక్కరే వున్నట్లు తెలుస్తోంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. సుమోలోని వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 09, ఫిబ్రవరి 2022

# చిదంబరం ఆక్షేపణ అసంబద్ధం

మహాభారతంలో అర్జునుడి దృష్టి పూర్తిగా పక్షి కన్నుపై కేంద్రీకృతం అయినట్లు మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ దృష్టి పూర్తిగా అభివృద్ధిపై కేంద్రీకృతమయి ఉన్నది. 2022-23 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రతిపాదనలను బట్టే ఆ విషయం స్పష్టమవుతోంది. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తాయిలాలు ప్రకటించడం, వివిధ వర్గాలకు ఇష్టారాజ్యంగా డబ్బుల్ని పంచిపెట్టడం ప్రధానమంత్రి తత్వం కాదని గత ఎనిమిది సంవత్సరాలుగా ఆయన ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్‌లను బట్టి అర్థమయి ఉండాలి. ఆయన ఎప్పుడు మాట్లాడినా భారత్ భవిష్యత్ గురించి మాట్లాడతారు. దీర్ఘకాలిక దృష్టితో పథకాలు రూపొందిస్తారు. మరో పాతిక సంవత్సరాల్లో భారత స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి ప్రపంచం నివ్వెరబోయే విధంగా అభివృద్ధి సాధించిందని అనుకోవడానికి ప్రాతిపదికగా ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు మోదీయే ప్రకటించారు. దేశ అభివృద్ధికి ప్రాతిపదిక ఏమిటి? దేశంలో మౌలిక సదుపాయాలు ప్రపంచ స్థాయిలో ఏర్పడడం, అందరికీ చేతినిండా పని లభించడం, నిరంతరం నిర్మాణాత్మకమైన పనులు అమలు జరుగుతుండడం. ఈ ఆలోచనతోనే గత ఏడాదితో పోలిస్తే మౌలిక సదుపాయాల కల్పనకు 35 శాతం అదనంగా నిధులు కేటాయించి రూ. 10 లక్షల కోట్లు ఖర్చు పెట్టాలని నిర్ణయించారు. దీని వల్ల రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, రేవులు, భవంతులు, అనేక ప్రాజెక్టులు, రవాణా సౌకర్యాల కల్పన, నిర్మాణ కార్యక్రమాలు అమలు జరుగుతూనే ఉంటాయి. దేశంలో సరుకుల రవాణా అత్యంత వేగవంతంగా జరిగి వేల కోట్ల ధనం ఆదా అవుతుంది. సకాలంలో ముఖ్యమైన ప్రాజెక్టుల అమలుకు వివిధ మంత్రిత్వ శాఖలు, ఏజెన్సీల మధ్య సమన్వయం ఏర్పడుతుంది. డిజిటల్ టెక్నాలజీ, జిఐఎస్ ఈ-గతి శక్తికి వెన్నెముకగా పనిచేస్తాయి. రైలు అనుసంధానంలో భాగంగా 100 ప్రధానమంత్రి గతి శక్తి కార్గో టర్మినల్స్, 25వేల కి.మీ మేరకు జాతీయ రహదారులు నిర్మాణమవుతాయి. గత ఐదేళ్లలో సాధించినదానికంటే ఇది రెట్టింపు. రైల్వే, రహదారులకు 50 శాతం అదనంగా నిధులు కల్పించగా, నగరాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, గృహ నిర్మాణానికి, రేవులకు 20 శాతం అదనపు నిధులు కల్పించారు. 2020-25 వరకు జాతీయ మౌలిక సదుపాయాల కల్పనకు రూ.111 లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నారంటే ఏడాదికి 20-.22 లక్షల మేరకు పెట్టుబడులు పెడుతున్నారన్న మాట. దేశంలో మొత్తం మౌలిక సదుపాయాల పెట్టుబడుల్లో 45 శాతం కేంద్రమే ఖర్చుపెడుతోంది. కేంద్రం తనకు తాను మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించుకోవడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు పట్టణ మౌలిక సదుపాయాల కల్పనకు, నీటిపారుదల ప్రాజెక్టులకు, ఆరోగ్యం, విద్యా రంగాలకు ఖర్చు పెట్టేందుకు ఈ బడ్జెట్‌లో రూ. లక్ష కోట్లు కేటాయించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ మొత్తం రూ.85వేల కోట్లు పెరిగింది. ఈ మొత్తాన్ని రాష్ట్రాలకు, 50 సంవత్సరాల్లో చెల్లించే విధంగా వడ్డీ లేని రుణాల రూపంలో కేటాయిస్తారు.ఇవన్నీ అమలు చేస్తామన్న ఆత్మవిశ్వాసం ఉన్నందుకే వృద్ధి రేటు 9.2 శాతానికి చేరుకోగలదని ప్రభుత్వం ప్రకటించింది. అందుకే ఇది ఎంతో దూరదృష్టితో ఆలోచించి ప్రవేశపెట్టిన బడ్జెట్‌గా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) ప్రకటించింది. ఉపాధి కల్పన, ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడానికై మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు ఖర్చుపెట్టడంపై మోదీ ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందని ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జియావా ప్రశంసించారు. భారతదేశంలో అభివృద్ధి ఉధృతంగా సాగుతుందని తాము అంచనా వేస్తున్నట్లు ఆమె అన్నారు.దేశంలో బహుముఖంగా, బహు రంగాలలో, బహు వర్గాలకోసం అభివృద్ధి చేపట్టాలనే లక్ష్యంతోనే ఈ బడ్జెట్ ప్రవేశపెట్టారనడంలో ఎటువంటి సందేహం లేదు. మహిళలు, యువతకు అవకాశాలు కల్పించడం కోసం మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వినూత్న బడ్జెట్ ఇది. దేశంలో సేవల రంగానికి బడ్జెట్‌లో ఇచ్చిన ప్రాముఖ్యతను చూస్తే అనేకమందికి ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయనడంలో సందేహం లేదు. యువతకు నైపుణ్యాలను అభివృద్ధి కోసం, ఉత్పాదకతను పెంచేందుకు ప్రోత్సాహక పథకాలను ప్రవేశపెట్టారు. దీనివల్ల 14 రంగాల్లో 60 లక్షలమందికి ఉపాధి కల్పన జరుగుతుంది. ఎంఎస్ఎం ఉపాధి కల్పనకు జాతీయ కెరీర్ సేవలు, అసంఘటిత వర్గాలకు ఈ-శ్రమ్, మెరుగైన ఉపాధి కల్పనకోసం నైపుణ్యం గల వారిని గుర్తించేందుకు యజమానులు-%--%ఉద్యోగులకోసం మ్యాపింగ్, స్టార్టప్‌ల కోసం పన్ను రాయితీలు, వ్యవసాయ రంగంలో డ్రోణుల వంటి వినూత్న ప్రయోగాలు, నాబార్డ్ ద్వారా వ్యవసాయ రంగంలో స్టార్ట్ అప్‌లకు ప్రోత్సాహం, మహిళా స్వయం సహాయ కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు మిషన్ శక్తి వంటి నిర్ణయాలు బడ్జెట్‌లో అనేకం ఉన్నాయి. రైతులకు కనీస మద్దతు ధర చెల్లించేందుకు రూ. 2 లక్షల 37 వేల కోట్లు కేటాయించారు.స్వాతంత్ర్య సాధన తర్వాత వంద సంవత్సరాలు పూర్తి చేసుకునే లోపు పేదరికం నుంచి పూర్తిగా విముక్తి అయి ప్రపంచంలో అగ్రదేశాల జాబితాలో చేరాలన్నదే మోదీ ప్రభుత్వ ఆశయం. దేశ ఆర్థిక వ్యవస్థను సమూలంగా కుదుపు కుదిపి గ్రామాల నుంచి రాజధానుల వరకు అభివృద్ధిని విస్తృతం చేసేందుకు రూపొందించిన ఈ బడ్జెట్‌ను పెట్టుబడిదారీ వర్గాల బడ్జెట్‌గా మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి చిదంబరం విమర్శించడం ఆశ్చర్యకరంగా ఉన్నది. నిజానికి చిదంబరం ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడే స్వదేశీ కంపెనీలకు ఆదాయపు పన్ను రేటు తగ్గించారు. కనీస ప్రత్యామ్నాయ పన్ను నుంచి కంపెనీలకు అయిదేళ్ల పాటు ఊరట కల్పించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ ఆయన కాలంలోనే తీవ్రస్థాయికి చేరుకుంది, విదేశీ పెట్టుబడుల పరిమితిని కూడా చిదంబరమే పెంచారు. కస్టమ్స్ డ్యూటీలను తగ్గించారు. ఆదాయపన్ను, సంపదపన్ను, ఫెరా చట్టాల నుంచి సంపన్న వర్గాలను కాపాడేందుకు స్వచ్ఛంద వెల్లడి పథకాన్ని ఆయనే ప్రవేశపెట్టారు. ఎవరిది పెట్టుబడిదారీ వర్గాల బడ్జెట్? చిదంబరందా, నిర్మలా సీతారామన్‌దా?అత్యాధునిక మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల ద్వారా ఆధునిక భారత్‌ను నిర్మించడంతో పాటు పేదలు, మధ్యతరగతి వర్గాలు, యువకులకు అభివృద్ధి ఫలాలు చేరేందుకు, ప్రతి పేద కుటుంబానికీ పక్కా ఇల్లు, నల్లా నీరు, శౌచాలయం, గ్యాస్ సౌకర్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించేందుకు, ఆర్థిక వ్యవస్థ ఆత్మనిర్భరంగా మారేందుకు, పెద్ద ఎత్తున ఉపాధి కల్పనకు, వ్యవసాయరంగాన్ని ఆధునీకరించేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ప్రతిపక్షాలకు అది కార్పొరేట్ బడ్జెట్‌గా కనిపించడం వారి మూర?త్వానికి నిదర్శనం. 7-8 సంవత్సరాల క్రితం భారతదేశంలో జీడీపీ రూ.110 లక్షల కోట్లు. ఇవాళ అది రూ. 230 లక్షల కోట్లకు చేరుకుంది. అంటే నిరంతరం ఆర్థిక వ్యవస్థ విస్తరించేందుకు మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లా కాదా? మిథ్యాప్రపంచంలో బతుకుతూ శుష్క వాగ్దానాలు, శూన్య హస్తాలతో ప్రజలను మోసగించే అలవాటు ఉన్న రాజకీయ పార్టీల నుంచి అర్థవంతమైన విమర్శలను ఆశించలేము.

# బహుముఖ పోటీలో బీజేపీకే మొగ్గు

పెద్ద రాష్ట్రాలతో పాటు ఎన్నికలు జరుగుతున్నప్పుడు చిన్న రాష్ట్రాల కథనాలు విస్మరణకు గురయ్యే అవకాశం ఉంది. అలాగని అక్కడి పోరేమీ తక్కువ రసాత్మకం కాదు. మణిపూర్, గోవా శాసనసభలకు జరుగుతున్న ఎన్నికల్లో ఈసారి మామూలు కంటే ఎక్కువ పార్టీలు బరిలో ఉన్నాయి. సహజంగానే అన్నీ తమ గెలుపు పట్ల ధీమాగా ఉన్నాయి. కానీ క్షేత్రస్థాయిలో వాటి విజయావకాశాలను ప్రభావితం చేయగలిగే అంశాలు ఎన్నో. 5 రాష్ట్రాల ఎన్నిక లను విశ్లేషిస్తూ ఢిల్లీకి చెందిన ప్రతిష్ఠాత్మక సీఎస్‌డీఎస్, ప్రత్యేకంగా రాస్తున్న వ్యాస పరంపరలో ఇది మొదటిది.కోవిడ్ మహమ్మారి మూడోసారి విరుచుకు పడుతున్న తరుణంలో భారత ఎన్నికల సంఘం... ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, గోవా, మణిపూర్ రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంపై మిశ్రమ అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. రాజకీయ పార్టీలూ, నేతలూ ఎన్నికల సంఘం నిర్ణయన్ని స్వాగతించినా ఇత రులు మాత్రం ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టారని విమర్శలు చేశారు. ఎన్నికల సంఘం తీరు రోమ్ తగలబడుతూంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించినట్టుగా ఉందని వ్యాఖ్యానించారు. అయితే ఎన్నికల సంఘం... ఎనభై ఏళ్ల పైబడ్డ వారికి, కోవిడ్ బాధితులు, దివ్యాంగు లకు పోస్టల్ బ్యాలెట్ల వంటి సౌకర్యాలు కొన్ని ఏర్పాటు చేసి... బహిరంగ ర్యాలీలు, రోడ్‌షోలు, ప్రదర్శనలు, పాదయాత్రలకు మాత్రం విస్పష్టంగా నో చెప్పింది. ఓటింగ్ జరిగే సమయాన్ని ఒక గంట పొడిగించి, పోలింగ్ కేంద్రాల వద్ద కోవిడ్ సంబంధిత రక్షణ చర్యలన్నింటినీ తప్పనిసరి చేసింది. ఈ చర్యలన్నీ చదివేందుకు, ఇంటర్నెట్, సోషల్ మీడియాల్లో చూసుకునేందుకు బాగానే ఉంటాయి కానీ... వాస్తవ పరిస్థితుల్లో వీటి అమలు మాత్రం చాలా కష్టం. కోవిడ్ కేసుల నేపథ్యంలో ఎన్నికలను వాయిదా వేసి ఉండే బాగుండేది. కానీ హడావుడిగా ప్రకటించడం ఎన్నికల సంఘం కూడా రాజకీయ ఒత్తిళ్లకు లోనవుతోందనేందుకు నిదర్శనం.తాజా ఎన్నికల్లో దేశవ్యాప్తంగా మీడియా దృష్టి మొత్తం ఉత్తర ప్రదేశ్, పంజాబ్‌లపైనే కేంద్రీకృతమై ఉంది. మిగిలిన మూడు రాష్ట్రాల వివరాలూ, విశ్లేషణలూ తక్కువగానే అందుతున్నాయి. వివక్షకు తావు లేకుండా... అందరి సమాచారాన్ని ఇచ్చే విషయాన్ని కార్పొరేట్ మీడియా ఎప్పుడో మరచిపోయింది. వీటన్నింటి కారణంగా ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో సవ్యంగా జరుగడం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ఎన్నికల్లో మణిపూర్, గోవాల పరిస్థితి ఏమిటన్నది ఒక్కసారి విశ్లేషించి చూడాలి.

**సంక్లిష్ట ముఖచిత్రం... మణిపూర్**

అరవై అసెంబ్లీ సీట్లున్న ఈ ఈశాన్య రాష్ట్రంలో పోటీ బహుముఖం. బీజేపీ, కాంగ్రెస్ కూటమి, నేషనలిస్ట్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీఎఫ్), నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పీపీ)లకు కొన్ని సీట్లలో చిన్న చిన్న పార్టీలు, ఇండిపెండెంట్ల నుంచి సవాళ్లు ఎదురవుతున్నాయి. బీజేపీ సొంతంగా



పోటీ చేస్తూండగా, కేంద్రంలో ఎన్డీయే భాగస్వాములైన ఎన్‌పీఎఫ్, ఎన్‌పీపీలు రాష్ట్రంలో విడిగా పోటీ చేయాలని నిర్ణయించాయి. సీపీఐ, సీపీఎం, ఆర్ఎస్‌పీ, జేడీ (ఎస్)లతో కాంగ్రెస్ కూటమి ఏర్పాటు చేసు కుంది. మణిపూర్ రాజకీయ ముఖచిత్రం, చరిత్ర చాలా సంక్లిష్ట మైందే. పార్టీలు, భౌగోళిక ప్రాంతాలవారీగా విడిపోయి ఉంటాయి. మొత్తం అరవై అసెంబ్లీ సీట్లలో నలభై వరకూ ఇంఫాల్ లోయ ప్రాంతంలో ఉంటాయి. ఇక్కడ మెయిటీ వర్గపు ఆధిపత్యం ఎక్కువ. నాగాలు, కుకీల ప్రాబల్యమున్న పర్వత ప్రాంతాల్లో 20 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 2017 నాటి ఎన్నికల్లో కాంగ్రెస్ 28 స్థానాలు దక్కించుకుని అసెంబ్లీలో అతిపెద్ద పార్టీగా అవతరించినా... ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో విఫలమైంది. కాంగ్రెస్ పార్టీ అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని ఇతర పార్టీల ఎమ్మెల్యేలను ఆకర్షించడం ద్వారా బీజేపీ 21 సీట్లతోనే అధికారంలోకి వచ్చింది. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్య మంత్రి ఓక్రామ్ ఐబోబి 15 ఏళ్ల అధికారానికి తెరపడింది. బీరేన్ సింగ్ నేతృత్వంలో బీజేపీ... ఎన్‌పీపీ, ఎన్‌పీఎఫ్, తృణమూల్ కాంగ్రెస్, లోక్ జనశక్తి, ఒక స్వతంత్ర అభ్యర్థుల సాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈసారి కూడా కనీసం 40 స్థానాలను గెలుచుకుని అధికారం లోకి వస్తామని బీజేపీ ధీమాగా ఉంది. సుస్థిరమైన ప్రభుత్వాన్ని అందివ్వడం మాత్రమే కాకుండా... రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, ఇన్నర్ లైన్ పర్మిట్ వ్యవస్థ అమలు ద్వారా ప్రజల నమ్మకం పొందడం ఇందుకు కారణాలుగా చూపుతోంది. మణిపూర్ రాష్ట్రంలోకి వచ్చేం దుకు ఇతర రాష్ట్రాల వారు ముందస్తు అనుమతి తీసుకోవాలన్న ఇన్నర్ లైన్ పర్మిట్ ప్రజల చిరకాల డిమాండ్.

దీనికి తోడు... ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవలే రాష్ట్రంలో దాదాపు ఐదు వేల కోట్ల రూపా యలతో 21 మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టడం కూడా తమకు కలిసివస్తుందని బీజేపీ నమ్ముతోంది. అయితే రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన తమను ఎస్టీల్లో చేర్చాలన్న మెయిటీల డిమాండ్‌పై ఏకాభిప్రాయం సాధించడంలో బీజేపీ విఫలమైంది. అలాగే మణిపూర్ (హిల్ ఏరియాస్) అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్స్ బిల్ 2021 ఆమోదం పొందకపోవడమూ... రాష్ట్రంలోని పర్వతప్రాంత ప్రజలు, ఇతరుల మధ్య విభేదాలకు కారణమవుతోంది. ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన నేతలు ఎక్కువ కావడంతో అందరినీ సర్దుబాటు చేసే అవకాశాలు తగ్గిపోయాయి. కాంగ్రెస్ నుంచి వచ్చిన 11 మంది ఎమ్మెల్యేలకు, ఇద్దరు టీఎంసీ, ఎల్‌జేపీ మాజీలకు మళ్లీ అసెంబ్లీ టిక్కెట్లు ఇవ్వడం సొంతపార్టీ నేతలు, కార్యకర్తల అసంతృప్తికి కారణమవుతోంది. ఈ అంశాలన్నీ ఫిబ్రవరి 14 నాటి ఎన్నికల్లో బీజేపీ మీద ప్రతికూల ప్రభావం చూపవచ్చు. బీజేపీ అవకాశాలకు గండికొట్టగల ఇంకో కారణం... రాష్ట్రంలో రాజుకుంటున్న ప్రాంతీయ విద్వేషాలు. 2017లో తొమ్మిది సీట్లలో పోటీ చేసిన ఎన్‌పీపీ, వాటిల్లో నాలుగు గెలుచుకోగలిగింది. ఇప్పుడు ఆ పార్టీ 40 సీట్లకు పోటీ చేస్తోంది. ఎన్‌పీఎఫ్ గత ఎన్నికల్లో నాగాల ఆధిపత్యం ఉన్న 11 స్థానాల్లో పోటీ చేసి నాలుగింటిలో విజయం సాధించింది. చివరగా చొరబాటుదారులు చురాచెండ్‌పూర్‌లో జరిపిన దాడి నేపథ్యంలో ఆర్మ్‌డ్ ఫోర్సెస్ (స్పెషల్ పవర్స్) యాక్ట్‌తో కల్లోలిత ప్రాంత స్థాయిని కొనసాగించడమూ అధికార పార్టీకి కలిసివచ్చే అంశం కాదు. కుకీ పీపుల్స్ అలయన్స్ పేరుతో ఏర్పడ్డ కొత్త పార్టీ కనీసం తొమ్మిది అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ ఓట్లను చీల్చగలదని అంచనా. పరిస్థితులన్నింటినీ పరిగణలోకి తీసుకుంటే ప్రస్తుతానికి బీజేపీకే విజయావకాశాలు కనిపిస్తున్నాయి. కానీ, అవకాశ వాద రాజకీయాలకు ప్రాధాన్యం లభించే రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను అంచనా వేయడం అంత సులువేమీ కాదు.

**గోవాలోనూ బహుముఖమే...**

గోవా అసెంబ్లీ ఎన్నికల బరిలో ఈసారి ఒకవైపు బీజేపీ, ఇంకోవైపు కాంగ్రెస్, గోవా ఫార్వార్డ్ పార్టీ (జీఎఫ్‌పీ)ల కూటమి మాత్రమే కాదు... మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ (ఎంజీపీ), తృణమూల్ కాంగ్రెస్‌ల కూటమి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఏఏపీ) కూడా ఉండటంతో పోటీ బహుముఖంగానే ఉండనుంది. గత ఎన్నికల్లో (2017) భారతీయ జనతా పార్టీ మొత్తం నలభై స్థానాల్లో 13 మాత్రమే గెలుచు కున్నా... ఓట్ షేర్ మాత్రం 32 శాతం దాకా సంపాదించగలిగింది. మరోవైపు కాంగ్రెస్ 28 శాతం ఓట్ షేర్‌తో 17 స్థానాల్లో విజయం సాధించింది. కాకపోతే మణిపూర్‌లో మాదిరిగానే నిర్ణయాలు తీసుకోవడంలో కాంగ్రెస్‌లో జరిగిన ఆలస్యం కాస్తా కాషాయపార్టీకి వరంగా మారింది. బీజేపీ వేసిన రాజకీయ ఎత్తులకు చిత్తై అధికారానికి దూరం కావడమే కాకుండా... ఏకంగా 14 మంది ఎమ్మెల్యేలను కోల్పోయింది.కొంతమంది ఎమ్మెల్యేలు తృణమూల్ వైపునకూ మొగ్గిపోవడం గమనార్హం.ప్రమోద్ సావంత్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం గత ఎన్నికల వాగ్దానాలను నిలబెట్టుకోలేదన్న విమర్శను ఎదుర్కొంటోంది. ఉక్కు మైనింగ్‌ను మళ్లీ ప్రారంభిస్తామన్న బీజేపీ హామీ నెరవేరలేదు. ఈసారి గెలిస్తే... రాష్ట్ర ప్రభుత్వపు సంస్థ ద్వారా మళ్లీ ప్రారంభిస్తామని బీజేపీ చెబుతోంది. దీంతోపాటు మొల్లెం అటవీ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం, పర్యావరణ సమతౌల్య పరిరక్షణ, కోవిడ్ నిర్వహణ, మాధే నది నీటిని కర్ణాటకతో పంచుకోవడం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ధరల పెరుగుదల వంటి అనేక అంశాలు బీజేపీకి వ్యతిరేకంగా నిలుస్తున్నాయి! ప్రాంతీయ పార్టీల మద్దతు కోల్పోయిన బీజేపీకి క్రిస్టియన్ (25 శాతం) ఓటర్లతోనూ పెద్దగా సంబంధాలు లేవు. పార్టీలకు అతీతంగా ఓటర్లను ఏకం చేయగల కరిష్మా ఉన్న కేంద్ర మాజీ రక్షణశాఖ మంత్రి, గోవా మాజీ ముఖ్యమంత్రి మనోహర్ పారిక్కర్ లాంటి నేతలు లేకపోవడం బీజేపీ మళ్లీ గద్దెనెక్కేందుకు అడ్డంకులుగా నిలుస్తున్నాయి.ఉద్యోగాల భర్తీలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు, ప్రభుత్వ వ్యతిరేకత, చర్చిలు, సామాజిక కార్యకర్తలపై పెరుగుతున్న దాడులు, పౌర చట్టానికి సవరణలు, ఎన్ఆర్‌సీ తదితర అంశాలూ బీజేపీకి ఇబ్బందికరమైన అంశాలే. వీటన్నింటికీ తోడుగా ఈసారి ఎన్నికల్లో కొత్తగా ఆమ్ ఆద్మీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ బరిలో ఉన్నాయి. ఈ రెండు పార్టీలూ బీజేపీ మద్దతుదార్ల ఓటర్లను చీల్చే అవకాశం ఉంది. ఢిల్లీలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను చూపుతూ ఆమ్ ఆద్మీ పార్టీ తమకు ఒక అవకాశం ఇవ్వాల్సిందిగా ఓటర్లను అభ్యర్థిస్తోంది. కాంగ్రెస్ నుంచి వలస వచ్చిన అనుభవజ్ఞుల సాయంతో తమకూ కొన్ని సీట్లు రాగలవన్న ఆశతో తృణమూల్ కాంగ్రెస్ ఉంది. అయితే... గోవాలో బీజేపీకి ఊరటనిచ్చే ఒక అంశం ఉంది. ఇక్కడ రాజకీయాలు వ్యక్తులపైనే ఎక్కువ ఆధారపడి ఉంటాయి, పార్టీలపై కాదు.గెలుపోటముల మధ్య తేడా కూడా చాలా స్వల్పం. చిన్న చిన్న నియోజకవర్గాల కారణంగా కొన్ని వేల ఓట్లతో విజయం కాస్తా అపజయంగా మారిపోగలదు. బహుముఖ పోటీ జరుగుతున్న నేపథ్యంలో జరిగే ఓట్ల చీలిక బీజేపీకి లాభం చేకూర్చే అవకాశం ఉంది. 2017లో గెలిచిన 24 మంది పార్టీలు ఫిరాయించడం వల్ల గోవా ప్రజలకు నేతలపై ఉన్న నమ్మకమూ సన్నగిల్లింది. ఈ ఆగ్రహాన్ని వ్యక్తం చేయాల్సి వస్తే మాత్రం ఈసారి హంగ్ అసెంబ్లీ ఏర్పడే అవకాశం ఉంది. మొత్తమ్మీద గోవా, మణిపూర్ రాజకీయాల్లో ఈసారి కూడా ఫిరాయింపులు తమదైన పాత్ర పోషిస్తాయా లేదా అన్నది చూడాలి. ఒపీనియన్ పోల్స్ ప్రకారం బీజేపీకి మణిపూర్‌లో కొంత మొగ్గు ఉన్నట్లు కనిపిస్తోంది. గోవాలో మాత్రం వెనుకబడి ఉంది. కానీ, ఈ పరిస్థితి మారేందుకు ఎక్కువ సమయమేమీ పట్టకపోవచ్చు.

# ఆదర్శ జీవితానికి కొలమానం

సుప్రసిద్ధ ఫొటో జర్నలిస్టుగా, ప్రజల జీవనాన్ని, వారి సంస్కృతిని జీవితాంతం తన కెమెరాకన్నులో బంధించి పేద ప్రజల బతుకు చిత్రాన్ని అక్షర సత్యంగా నాలుగు దశాబ్దాలకు పైగా అందిస్తూ వచ్చిన ప్రజా కళాకారుడు భరత్ భూషణ్. ఆయన నిజ జీవితంలో కూడా తిరుగులేని ఒక ఆదర్శ శిఖరం! భరత్ దశాబ్దాలుగా క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ కూడా తన కెమెరా కన్నుకు క్షణం విశ్రాంతి నివ్వలేదు. విద్యావంతురాలైన పేదింటి మహిళా రత్నం సుభద్రను ఆదర్శ వివాహం చేసుకున్నారు. ఈ వివాహం తర్వాత రెండు కుటుంబాలకు కనపడకుండా నెలల తరబడి కాదు, కొన్నేళ్లపాటు అజ్ఞాత జీవితాన్ని కూడా గడుపుతూ ఆమె జీవితాన్ని తీర్చిదిద్దాడు. ఈ జంటను కాపాడు కుంటూ వారి ఆదర్శానికి ఒక దిక్సూచిగా నిలబడవలసిన ధర్మం నాకూ, నా భార్య సుధారాణిపైన పడింది. అలా వారి అజ్ఞాత దాంపత్యం కొత్త చిగుళ్లు తొడిగింది. కల వారి కుటుంబంలో పుట్టిన భరత్, పేద కుటుంబంలో పుట్టిన విద్యావంతురాలైన సుభద్రను చేసుకోవడంతో ఎదురైన కొత్త కష్టాలను ధైర్యంతో, మనో నిబ్బరంతో ఎదు ర్కొంటూ వచ్చాడు.'ఉదయం' దినపత్రిక ద్వారా (1984-86) మొదలైన మా స్నేహం వయోభే దంతో నిమిత్తం లేకుండా, ప్రాంతా లతో సంబంధం లేకుండా ఎదుగుతూ వచ్చింది. అందు వల్ల భరత్ భౌతికంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగమైన తెలంగాణకు చెందినా, ఏ కోశానా ప్రాంతాల స్పృహ లేకుండా తెలుగువాళ్లుగా స్నేహ బాంధవ్యం పెరిగి బలపడుతూ వచ్చింది. ఈ బంధం, ఆత్మీయతల అనుబంధంగా పెరుగుతూ వచ్చింది కనుకనే హైదరాబాద్ లోని మా ఇల్లు భూషణ్ దంపతుల సొంతిల్లుగానే మారిపోయింది. ఈ చరిత్ర మన జర్నలిస్టు మిత్రులలో చాలా కొద్దిమందికే తెలుసు. మొన్న భరత్ పేద ప్రజా జీవితాలకు అంకితమైన ఫొటో జర్నలిస్టుగా కన్నుమూసే వరకూ మా కుటుంబాల ఆత్మీయతలు ఎక్కువ మందికి తెలియవు. మొన్నమొన్న భరత్ కన్నుమూసే వరకు, చివరి క్షణాల వరకూ భరత్, సుభద్రలు, వారి కుమార్తె అనుప్రియ, కొడుకు అభినవ్ నాతో భరత్ ఆరోగ్య విషయాల గురించి చెబుతూనే ఉన్నారు. వృద్ధాప్యం వల్ల నేను ఎక్కువసార్లు భరత్ ఇంటికి వెళ్లి ఇంతకు ముందులా అతడిని పరామర్శిస్తూ ముచ్చ టలాడటం కుదరలేదు. అందువల్ల కేవలం ఫోన్ కాల్స్ ద్వారా సమాచారం తెలుసు కుం టూ ఉండేవాడిని. తను ఏ చిన్న ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసుకున్నా విధిగా నాకు ఫోన్ చేస్తూ మీరు కూడా వస్తే 'నాకు దండి'గా ఉంటుందని చెప్పేవాడు. కానీ నా ఆరోగ్య పరిస్థితి, వృద్ధాప్య దశవల్ల నేను వాటిలో కొన్నింటికీ వెళ్లేవాడిని కాదు. ఐనా విధిగా సమాచారం మాత్రం భరత్ అందిస్తూనే ఉండేవాడు. అరుదైన ప్రజల, పేదసాదల ఫొటో జర్నలిస్టుగా, కళాకారుల్లో అరుదైన సమాజ స్పృహ తీవరించి ఉన్న వ్యక్తిగా భరత్‌ను నేను పరిగణిస్తాను. అంతేగాదు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, తరువాత ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన తరువాత కూడా తెలంగాణ వాసి అయిన భరత్‌కు తెలిసినంత లోతుగా తెలంగాణ సంస్కృతీ వైభవానికి చెందిన అనంతమైన పార్శ్వాలు మిగతా తెలంగాణ కళా కారులకు తెలియ వంటే ఆశ్చర్యం చెందాల్సిన అవసరం లేదు. తెలంగాణ ప్రజా జీవితానికి చెందిన అనేక కోణాలను, చివరికి ఇళ్ల తలుపు చెక్కల సొగసుల్ని, వంటింటి సామాన్ల తీరు తెన్నుల్ని అక్షరబద్ధమూ, చిత్రాక్షర బద్ధమూ చేసి చూపరుల్ని ఆశ్చర్యచకితులను చేశాడు భరత్.

## మాటూరు హైస్కూల్ టెన్త్ విద్యార్థులకు కరోనా సెకండ్ డోస్ వ్యాక్సిన్



మధిర ఫిబ్రవరి 8 ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మాటూరు పి. హెచ్.సి ఆరోగ్య సిబ్బంది శ్రీమతి సత్యవాణి, శ్రీమతి విజయలక్ష్మి లచే కోవిడ్ వాక్సిన్ అందించటం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయి కృష్ణమాచార్యులు మాట్లాడుతూ కరోనా వంటి ప్రమాదకరమైన రోగాలు ఎదుర్కోవాలంటే వ్యాక్సిన్ తప్పనిసరి అని తెలియజేస్తూ ఎవరూ వ్యాక్సిన్ గురించి అపోహలు పెట్టుకోవద్దు, అందరికీ వ్యాక్సిన్ అవసరమని తెలిపారు. గత సంవత్సర కాలంగా కరోనా వ్యాక్సిన్ ను అందరికీ అందిస్తు విశేష కృషి చేస్తున్న ఆరోగ్య సిబ్బంది ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు సంక్రాతి శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, కంచిపోగు ఆదాము, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు,బానోత్ బావ్ సింగ్, వేము రాములు, పి లక్ష్మి , గుంటుపల్లి రమాదేవి, వేములపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్న బాలింగ్ గౌతమ్



శేరిలింగంపల్లి- ప్రజా పాలన : హఫీజ్ పెట్ 109 డివిజన్ పరిధిలోని సాయినగర్ బస్తి లో కాలనీ వాసులు తో కలిసి వల సమస్యలు తెలుసుకున్నా హఫీజ్ పెట్ 109 డివిజన్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని రేషన్ కాలనీ లోని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని ప్రతి నిమిషం కాలనీవాసుల అభివృద్ధి కి ముందుంటానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సంజు సాగర్ , పాషా భాయ్,శ్రీధర్, ముజీబ్,రెడ్డి, కమాజి,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వో ను సన్మానించిన బొబ్బిళ్ళపాటి



మధిర ఫిబ్రవరి 8 ప్రజా పాలన ప్రతినిధిఎర్రుపాలెం మండలం నూతన ఎమ్మార్వో గా మంగళవారం నాడు తన కార్యాలయంలో లో ఇటీవల బాధ్యతలు చేపట్టిన తిరుమల చారి ని మంగళవారం ఎర్రుపాలెం మండలం ఎమ్మార్వో ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించన తెలంగాణ జాగృతి మధిర నియోజకవర్గ ఇంచార్జ్ బొబ్బిళ్ళపాటి బాబురావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పెండింగ్లో ఉన్న సమస్యలు త్వరగా పరిష్కరించాలని వారు కోరారు ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు అనిల్, సురేష్ పాల్గొన్నారు.

## సింగరేణి బ్లాకులను ప్రైవేటుకివ్వద్దు..

### కరపత్రాలను పంపిణీ చేసిన టీబీజీకేఎస్



బెల్లంపల్లి , ఫిబ్రవరి 8 , ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలోని సింగరేణి కి చెందిన నాలుగు బొగ్గు బ్లాకులను వేలంపాటలో ప్రైవేటు వారికి అప్పగించే ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు మంచిర్యాల జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను రెండవ రోజు సింగరేణి ఉద్యోగులకు, ఏజెంట్ ఆఫీస్, వృత్తి శిక్షణ కేంద్రాలలో, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు వారికి గనులు కేటాయించడం వలన రానున్న రోజుల్లో సింగరేణి సంస్థ కనుమరుగయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి మెరుగు రమేష్, ఏరియా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సమ్మయ్య, ఆలవేనా సంపత్, సదానందం, మురళీకృష్ణ, కిషన్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అరకొరగా అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం



శేరిలింగంపల్లి -ప్రజా పాలన /న్యూస్ :7వ రోజు బస్తీ బాట కార్యక్రమంలో అంజయ్య నగర్ లో స్థానిక నాయకులు ప్రజలతో కలిసి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు రవి కుమార్ యాదవ్ గారు పర్యటించడం జరిగింది. బస్తి పర్యటన అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన కమ్యూనిటీ హాల్ స్థలం లో అసాంఘిక కార్యక్రమాలుతో పాటు కొంతమంది టిఆర్ఎస్ నాయకులు వ్యాపార నిమిత్తం గుడిసెలు వేసి అద్దెలు వసూలు చేస్తూ స్థిరంగా నివాసముంటున్నారు దీనిపై ఎవరు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన. అదేవిధంగా విచ్చలవిడిగా పట్టపగలు బెల్టు షాపులు పెట్టి వ్యాపారం చేస్తున్నా స్థానిక ఎక్సైజ్ అధికారులు గాని నాయకులు గానీ పట్టించుకునే పాపాన పోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గత ప్రభుత్వ హయాంలో పిల్లల కోసం కేటాయించిన అంగన్వాడీ కార్యాలయ స్థలంలో ఇంతవరకు కార్యాలయాన్ని నిర్మించకుండా కబ్జా గురవుతున్న మిన్నకుండిపోయిన ప్రభుత్వఅధికారుల తీరు వారి నిర్లక్ష వైఖరికి నిదర్శనం. అదేవిధంగా చెత్తాచెదారం, పొంగి పొర్లుతున్న డ్రైనేజీ, స్మశాన వాటిక కు సరైన రోడ్డు మార్గం లేక స్థానికులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు ,సిసి రోడ్స్ అనేక సమస్యలు అంజయ్య నగర్ బస్తీలో నెలకొన్నాయి.. మరీ ముఖ్యంగా పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల పరిస్థితి అయోమయంగా ఉంది చాలీచాలని తరగతి గదులు, త్రాగడానికి మంచినీటి సౌకర్యం లేక రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో పందికొక్కుల్లా గా మధ్యవర్తులు లబ్ధి పొందుతూ విద్యార్థులకు సరైన పౌష్టికాహారాన్ని అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని రవి కుమార్ యాదవ్ గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్టి సమస్యపై సత్వరమే సంబంధిత అధికారులను కలిసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని బస్తీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ లో చేరిన వారు రాంరెడ్డి , దుర్గారావు, స్థానిక నాయకులు ఆంజనేయులు సాగర్, చంద్ర శేఖర్ యాదవ్, మన్యంకొండ, రవీందర్ సాగర్, వెంకటరమణ, సంతోష్ గుప్తా, చెన్నయ్య, వెంకట్ నాయక్, రవి నాయక్, భాస్కర్ రెడ్డి, మేరీ, రేఖ, సంతోష, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కురాకుల వెంకయ్యకు నివాళులు అర్పించిన డీసీసీబీ చైర్మన్



బోనకల్, ఫిబ్రవరి 8 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ మండలం అళ్లపాడు గ్రామం లో కూరకుల వేంకయ్య( ఐ ఎఫ్ ఎస్)17వ వర్థత్తి కి హాజరైన టి సి సి బి జిల్లా చైర్మన్ కూరకుల నాగభూషణం మంగళవారం ఆళ్లపాడు కె వి ఎం జడ్ పి ఎస్ ఎస్ ఆళ్లపాడు స్కూల్ లో జరిగిన వర్ధంతి కి హాజరై పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ వర్ధంతి సభకి హైస్కూలు ప్రాదనోపాద్యులు రమేష్ అధ్యక్ష తన జరిగింది జిల్లా సహకార సంఘం చైర్మన్ కూరకుల నాగభూషణం మాట్లాడుతూ వేంకయ్య ఆశయ లను ఆదర్శం గా ముందు కు తీసుకు వేళ్లి విద్యార్థి లు మంచి చదువులు చదుకోని మంచి ర్యాంకు చదించడం మే వెంకయ్య కు మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు. గ్రామ ప్రజలు ఐక్యం గా ఉండి స్కూల్ అభివృద్ధి చేసుకొవాలని మా నాన్న మా కుటుంబం ఈ స్కూలు కు అభివృద్ధి బాటలు వేయటం జరిగింది. పిల్లలు బాగా చదువు కోని మంచి ఫలితాలు రావాలని జరిగినా కరోనా కాలంలో పిల్లల చదువులు వేనక బడినాయి కరోనా నుంచి బయటా పడినామని, ఇప్పటి నుంచి మంచి చదువులు చదువుకుని వేంకయ ఆశయాలను ముందుకు తీసుకోని పొవాలని ఆయన కోరారు. సభలో వెంకయ్య స్పూర్తి దాయకం మైన పాటను పిల్లలు పాడి ఆనందింప చేసినారు. కవితలు పాటలతో వెంకయ్య కి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ మర్రి తిరుపతిరావు డీ సి సి పి చైర్మన్ కూరకుల నాగభూషణం యాదమ్మ దంపతులకు శాలువా తొ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పార లక్ష్మి నారయణ, ప్రాదనోపాద్యులు రమేష్, ఉపాధ్యాయులు చంద్రశ్రేకర్, పి ఈ టి మాధవరావు మరియు ఉపాధ్యాయులు, ఉ పాధ్యాయుని రాలు గ్రామ పేద్ద లు తోటకూర వేంకటేశ్వరరావు సామాజిక కార్యకర్త మరీదు బరకయ్య పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయాలి



మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి08, ప్రజాపాలన: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి రక్త నిధి కేంద్రంలో రక్త నిలువలు నిండుకుంటున్న సందర్గంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదజేశానుసరం రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి బెల్లంపల్లి ఎ సి పి ఎడ్ల మహేష్ ను కలిసి రక్త దాన శిబిరాల నిర్వహణ కొరకు వారికి మంగళవారం వినతి పత్రం అందజేశారు,ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లో ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన 1000 మంది తలసేమియా సికిల్ సెల్ వ్యాది గ్రస్తులు ఉన్నారు అని, కరోన వ్యాది భయంతో స్వచ్ఛంద సేవ సంస్థలు ముందుకు రకపోడం,వాక్సిన్ డ్రైవ్, సమ్మక్క సాలమ్మ జాతరతో రక్త దాన శిబిరాల నిర్వహణ లేక రక్తం అందక రొగులు మృత్యువాత పడుతున్నారని,రక్తదాన శిబిరాలతో ఇలా వచ్చిన రక్తాన్ని తలసేమియా సికిల్ సెల్ పిల్లలకు , మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్ లోని నిరుపేద రోగులకు ఉచితంగా అందచేస్తున్నాము అని వివరించడం జరిగిందని. దీనికి బెల్లంపల్లి ఎ సి పి ఎడ్ల మహేష్ స్పందించి బెల్లంపల్లి ఎ సి పి పరిధిలో ని పోలీస్ స్టేషనల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించి యువకులు పాల్గొనే విధంగా కృషి చేస్తానని తప్పకుండా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి తలసీమియా పిల్లల ప్రాణాలను కాపాడుదాం అని హామీ ఇచ్చినారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి ,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు సత్యపల్ రెడ్డి,రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యుడు కాసర్ల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## చిరునోముల లో ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు



బోనకల్, ఫిబ్రవరి 8 ప్రజాపాలన ప్రతినిధి: దేశవ్యాప్తంగా జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చిరునోముల గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నీ మండల సభ్యత్వాలు కార్యక్రమం ఇంఛార్జి కర్నాటి రామకోటేశ్వరరావు, చిరునోముల గ్రామ సర్పంచ్ ములకారపు రవితో కలసి పర్యవేక్షణ చేశారు. కర్నాటి రామకోటేశ్వరరావు మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు రెండు లక్షల బీమా పార్టీ కల్పిస్తుందని గ్రామాల్లో కాంగ్రెస్ కుటుంబ సభ్యులు సభ్యత్వం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బూత్ ఎన్రోలర్లు సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శాస్త్రి,మండల ఎస్సీసెల్ అధ్యక్షులు మర్పల్లి ప్రేమ్ కుమార్,ఉప సర్పంచ్ ఆముదాల పుల్లారావు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య భద్రు నాయక్, జిల్లా యూత్ నాయకులు బండి పవన్,ఆకుల గోపి జనప్రియా కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## సి సి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన జడ్పీ వైస్ చైర్మన్



బెల్లంపల్లి, ఫిబ్రవరి 8 , ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి మండలం బట్వాన్పల్లి గ్రామపంచాయతీ మన్నెగూడెంలో 6 లక్షల రూపాయల గ్రామపంచాయతీ నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను మంగళవారం మంచిర్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తోంగల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన ప్రతి గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు చేసుకోవాలని ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో సిసి రోడ్లు నిర్మించు కోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ తో పాటు, బెల్లంపల్లి ఎంపీపీ గోమాస శ్రీనివాస్, మాజీ చంద్రవెల్లి పి ఎస్ సి ఎస్ చైర్మన్ శ్రీ సింగతి పెద్దన్న, గ్రామసర్పంచ్ నిర్మల , వార్డుసభ్యులు, ఏ ఇ పరంజ్యోతి , తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క



బోనకల్, ఫిబ్రవరి 8 ప్రజాపాలన ప్రతినిధి:బోనకల్ మండలం బ్రాహ్మణ పల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించిన సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఇటీవలే మరణించిన వంగాల నాగేశ్వరావు, రావుల వెంకటేశ్వరావు, వంగాల నారాయణ కుటుంబాలను పరామర్శించి గ్రామ శాఖ అధ్యక్షుడు గంగసాని రాఘవరావు ఇంటిదగ్గర గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం పై గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేయడం జరిగింది. మరికొంత మంది కుటుంబాలను మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజవర్గ లీడర్ ఉమ్మ నేని రమేష్, బీసీ సెల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కందుల పాపారావు, బీసీ సెల్ మండల కార్యదర్శి వంగాల రామారావు, గీత కార్మిక సంఘం ప్రెసిడెంట్ గుడి ద రాములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాఘవరావు, దామల బాబు, మాజీ సర్పంచ్ తాటికొండ అచ్చయ్య ,గుజ్జర్లపూడి వినయ్, తాటికొండ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## దళిత్ శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు




మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి08, ప్రజాపాలన : భారత రాజ్యాంగాన్ని మార్చాలని వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ దళిత్ శక్తి ప్రోగ్రాం- మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యం లో రిలే నిరాహారదీక్షలు మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఐబీ చౌరస్తా,అంబేద్కర్ విగ్రహం మంచి మంచిర్యాల ఐకాన్ పక్కన దీక్ష కోసం కేటాయించిన స్థలంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి వంశీ మహారాజ్ మరియు సంఘీభావంగా వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారని తెలిపారు.

## ఉమ్మినేని లక్ష్మీనారాయణ సేవలు మరువలేనివి: గోవిందపురం ( ఎల్) గ్రామ సిపిఎం పార్టీ నాయకులు



బోనకల్ ఫిబ్రవరి 8 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధి లోని గోవిందాపురం ఎల్ గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామకమిటీ ఆధ్వర్యంలో ఉ మ్మినేని లక్ష్మీనారాయణ సంతాపసభ నిర్వయించడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ సిపిఎం పార్టీ లో ప్రజా సమస్యలపై కీలక పాత్ర పోషించిన నాయకుడు ఉ మ్మినేని లక్ష్మీనారాయణ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ కమిటీ కార్యదర్శి ఉమ్మనేని రవి,సీపీఎం సీనియర్ నాయకులు మాధినేని నారాయణ, సిపిఎం నాయకులు వై లక్ష్మణ్ రావు,మాధినేని వీరభద్రరావు,కోట కాటయ్య,జె.సునీత,ఎన్ వాని, కె చంద్రయ్య,బుచ్చయ్య , జానకిరామయ్య,కళ్యాణపు శ్రీను, స్వరూప,బస్వమ్మ ,నాగేంద్రమ్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# దళితుల జీవితాల్లో వెలుగులు నింపే గొప్ప పథకం

## విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



వికారాబాద్ బ్యూరో 08 ఫిబ్రవరి ప్రజాపాలన : దళిత బంధు దళితుల జీవితాల్లో వెలుగులు నింపే గొప్ప పథకమని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం దళిత బంధు, మన ఊరు మన బడి పథకాలపై వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశానికి విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులను సమాజంలో ఉన్నతంగా ఎదగడానికి, వారు ఆర్థికంగా బలోపేతం కావటానికి దేశంలో ఎక్కడా లేని దళిత బంధు పథకం తీసుకువచ్చారని కొనియాడారు. రాష్ట్రంలో దళిత బంధుకు ముఖ్యమంత్రి కేసీఆర్ 1200 కోట్ల నిధులు విడుదల చేశారని పేర్కొన్నారు. గ్రామం, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీలు వేయాలని సూచించారు. మార్చి 5 వరకు అన్ని నియోజకవర్గాల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలని స్పష్టం చేశారు. మండల స్థాయిలో ముందు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన 100 మంది లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. అధికారులు సూచిస్తున్న యూనిట్లతో పాటు వినూత్న ఆలోచనలతో కూడా పెట్టొచ్చని, దళిత బంధు నిధులు సక్రమంగా వినియోగించుకొని, ఆర్థికంగా లాభపడాలని వివరించారు. ఇద్దరు, ముగ్గురు లబ్ధిదారులు కలిసి పెద్ద పెద్ద వ్యాపారాలు కూడా చేసుకునే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారి నియామకం జరుగుతుందన్నారు. ఎలాంటి వాయిదాలు చెల్లించకుండా పూర్తి సబ్సిడీతో దళిత బంధు పథకం కింద నేరుగా లబ్ధిదారులకు పది లక్షలు వారి ఖాతాలో జమ అవుతాయని అన్నారు. రక్షణ నిధిలో భాగంగా లబ్ధిదారుని నుండి 10 వేలు, ప్రభుత్వం పది వేలు జమ చేసి, భవిష్యత్తుకు రక్షణగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో మరో ఇద్దరికి ఉపాధి కల్పించేలా లబ్ధిదారులు ఎదగాలని హితవు పలికారు. ప్రస్తుతం పైలట్ ప్రాజెక్ట్ గా నియోజకవర్గానికి 100 మందికి, రానున్న బడ్జెట్ తర్వాత 2 వేల మంది వరకు ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని పేర్కొన్నారు. అందరూ లబ్ధిదారులు ఒకే రకమైన స్కీం వైపు వెళ్లకుండా అనేక రకాల వ్యాపారాలు, యూనిట్ల స్థాపనకు కృషి చేయాలని సూచించారు. మన ఊరు మన బడి లో భాగంగా రాష్ట్రంలో 7289 కోట్ల ఖర్చుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. తొలిదశలో 3497 కోట్లతో 9123 పాఠశాలల అభివృద్ధి చేపట్టనున్నామన్నారు. మన ఊరు మన బడిలో భాగంగా వికారాబాద్ జిల్లాలో మొదటి దశలో 371 పాఠశాలల్లో 12 అంశాలతో అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. జిల్లాలో 790 మంది అత్యధికంగా ఉన్న పాఠశాల నుండి 100 మంది వరకు ఉన్న పాఠశాలలు ఎంపిక చేస్తారు. పాఠశాల మేనేజ్ మెంట్ కమిటీ ద్వారా నిధుల ఖర్చు, ఎస్ ఎం సి చైర్మన్, సర్పంచ్, ప్రధానోపాధ్యాయుడు, అసిస్టెంట్ ఇంజనీర్ లతో కూడిన నలుగురు సభ్యుల కమిటీ ద్వారా నిధులు ఖర్చు చేయాలి.

మన ఊరు – మన బడి పథకంలో భాగంగా మరుగుదొడ్లు, నీటి వసతి,విద్యుత్,ఫర్నిచర్, మేజర్, మైనర్ రెపర్ లు, పెయింటింగ్, గ్రీన్ చాక్ బోర్డులు,కాంపౌండ్ వాల్స్, కిచెన్ షెడ్లు,డైనింగ్ హాల్ లు,డిజిటల్ ఎడ్యుకేషన్ కు సంభందించి ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఉన్నత పాఠశాలల్లో,జూనియర్ కళాశాలలో గ్రంథాలయాలు. త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాలో పర్యటిస్తారు. నూతన కలెక్టర్ కార్యాలయంను ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి ఒక ప్రత్యేక విజన్ తో పని చేస్తుంటే కేంద్రం మాత్రం రాష్ట్రంపై వివక్ష చూపుతుంది. దేశంలో నూతనంగా నవోదయ కళశాలలు మంజూరు చేస్తే రాష్టానికి ఒక్కటి ఇవ్వలేదు. ఒక్క మెడికల్ కళశాల ఇవ్వలేరు, కాళేశ్వరానికి జాతీయ హెూదా ఇవ్వలేదు. రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేనస్తున్న ముఖ్యమంత్రి గారి పై విమర్శలు కాదు... రాష్టానికి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి లో పోటీ పడండి. పాలమూరు రంగారెడ్డి కి జాతీయ హెూదా కోసం మాట్లాడాని వారు పాదయాత్ర లో జిల్లా పెరు మార్పు గురుంచి మాట్లాడటము గర్వించదగ్గ విషయం. హాజరైన కలెక్టర్ నిఖిల, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, కాలే యాదయ్య, కొప్పుల మహేశ్వర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ మోతిలాల్, రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నాగేందర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళి కృష్ణ, జడ్పీ సిఈఓ జానకి రెడ్డి, ఎస్ సి కార్పొరేషన్ ఈ డి బాబు, డిఈఓ రేణుక, డిఆర్డిఏ పిడి కృష్ణన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి జాతర ఉత్సవాలకు వాల్ పోస్టర్ విడుదల



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేదీ 8 ప్రజా పాలన ప్రతినిధి :మంచాల మండలం పరిధిలో ఆరుట్ల లో గ్రామంలోమంగళవారం రోజు శ్రీ వేణుగోపాల స్వామి జాతర ఉత్సవాలకు సంబందించిన వాల్ పోస్టర్ లను గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్, ఎంపిటిసి లు చీరాల రమేష్ ,కావాలి శ్రీనివాస్ , ఆలయ అర్చకులు శ్రీదరాచార్యులు, పి ఎ సి ఎస్ డైరక్టర్ కొంగర జనార్ధన్ రెడ్డి, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు సద్దాం,వెంకటేష్ , సురేష్ , శివకుమార్,తులసి లచ్చిరాం,మాజీ సర్పంచ్ ఆనంగల్ల యాదయ్య, గ్రామస్తులు కావాలి బగ్గరాములు, గుడ్డిమల్ల చంద్రయ్య, సాతిరి ఏళ్లేశ,సుంకరి ప్రవీణ్ కుమార్,అనంగల్ల జంగయ్య, చిందం రఘుపతి, కందాల శ్రీశైలం, ఎన్నిదుల సురేష్,వస్పరి కుమార్,పోలమోని రాజు,రావుల భాషయ్య, పెద్దిరెడ్డి యాదగిరిరెడ్డి, నూకం రాజు, పున్నం రాము, చిందం జంగయ్య,కావాలి దర్శన్ ,పాంబాల బగ్గారాములు, మంకు వినోద్ ,జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్హేర్ మండలంలో సిమెంట్ రోడ్ల పనులకు భూమి పూజ చేసిన భూపాల్ రెడ్డి



హైదరాబాద్ 8 ఫిబ్రవరి ప్రజాపాలన:కల్హేర్ మండలంలో సిమెంట్ రోడ్ల పనులకు భూమి పూజ చేసిన భూపాల్ రెడ్డి శాసనసభ్యులు. సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో నేటి కల్హేర్ మండలంలోఉపాధి హామీ పథకం కింద మంజూరైన సిమెంట్ రోడ్ల పనులకు మంగళవారం నాడు నారాయణ్ ఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి చేతుల మీదుగా ఖానాపూర్–కె, జంల తండా, బిబిపెట్, ఫతేపూర్, ఇంద్రానగర్,పొమ్యా నాయక్ తండా తదితర గ్రామాల్లో భూమి పూజ చేయడం జరిగింది. తదుపరి కల్హేర్ మండలానికి చెందిన కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. సంబంధిత గ్రామాల సర్పంచులు, జిల్లా ప్రాయోజిత సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు పలువురు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీలో చేరికలు



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేది 8 ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండల్ పరిధిలో పోల్కంపల్లి బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో పోల్కంపల్లి అనుబంధ గ్రామమైన ఎంగల్ గూడా గ్రామానికి చెందిన గంగిరెడ్డి సుధాకర్ రెడ్డి ని కార్యదర్శిగా నియమించడం జరిగింది మరియు గంగారెడ్డి శైలజ రెడ్డి గారిని పార్టీలోకి ఆహ్వానించే సెక్టర్ మహిళా కన్వీనర్ గా నియామక పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని మహిళా కన్వీనర్ కంబాలపల్లి రజని గారు మాట్లాడుతూ బి ఎస్ పి పార్టీ ని బలోపేతం చేయాలని అన్ని సమస్యలకు బహుజనులకు రాజాధికారం తోనే పరిష్కారం అవుతాయని ఆర్ ఎస్ పి ప్రవీణ్ ని సీఎంగా చేయాలని అని కొనియాడారు ఈ కార్యక్రమంలో సెక్టార్ అధ్యక్షులు కంబాలపల్లి కిషన్ పోల్కంపల్లి %దీఎఖీ% కన్వీనర్ పెద్దముత్తనిగణేష్ , సెక్టర్ కార్యదర్శి కంబాలపల్లిగణేష్ , కంబాలపల్లి బిక్షపతి గారు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను నిలిపివేయాలి



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేదీ. 8 ప్రజాపాలన ప్రతినిధి: యాచారం మండల పరిధిలోని నందివనపర్తి అనుబంధ గ్రామమైన ఘంటోనిబావి వద్ద నూతనంగా నిర్మాణం చేపడుతున్న మూడెడ్ల యాదగిరిరెడ్డి గృహనిర్మాణమును నిలిపివేయాలని గత నెల 20న గ్రామ పంచాయతీ కార్యదర్శి మూడెడ్ల విష్ణువర్ధన్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మా ఇంటి స్థలంలో అక్రమంగా ఇంటినిర్మాణాన్ని మూడెడ్ల యాదగిరి రెడ్డి చేపడుతున్నాడని ఇంటి నిర్మాణ విషయమై గ్రామ పంచాయతీ నుంచి అనుమతి ఇవ్వవ్వవద్దని తద్వారా నిర్మాణమును నిలిపి వేయాలని కోరామని అన్నారు. ఈ నిర్మాణంపై ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకోలేదని ఇకనైనా అధికారులు స్పందించి ఇంటి నిర్మాణమును ఆపివేయాలని వారు కోరారు.

## అసెంబ్లీ లో తీర్మానం చేయాలి: కాంగ్రెస్



బెల్లంపల్లి, ఫిబ్రవరి 8, ప్రజా పాలన ప్రతినిధి: సింగరేణి కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం, సూరి బాబు, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం, మాట్లాడుతూ 8 సంవత్సరాలు అధికారం లో వున్నా తెరాస పార్టీ ఏనాడూ సింగరేణి అభివృద్ధి కొరకు కానీ, కార్మిక వర్గం కోసం కానీ మాట్లాడిన పాపానా పోలేదని విమర్శించారు. 8 సంవత్సరాలనుండి లేని ప్రేమ ఈనాడు సింగరేణి కార్మికులపై రావడం కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికి తప్ప మరొకటి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్తమారి సూరిబాబు టి పి సి సి కార్యదర్శి ,గెల్లి జయరాం యాదవ్ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్జల్బెల్లంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,ముచ్చర్ల మల్లయ్య యాదవ్, బెల్లంపల్లి టౌన్ మాజీ అధ్యక్షులు. సిలువెరి సత్యనారాయణ, మంతెన కొమురయ్య, మేకల శ్రీనివాస్,బర్రె మధునయ్య, దాసరి ప్రతాప్, దేవసాని ఆనంద్, మహమ్మద్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె అభివృద్ధికి నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి



జన్నారం రూలర్ ఫిబ్రవరి 08 ప్రజా పాలన:– పల్లె అభివృద్ధికి నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేవైఎం మండల అధ్యక్షుడు ఎం ప్రవీణ్ అన్నారు, ఈ సందర్భంగా ఆయన మంగళవారం ప్రజాపాలనతో మాట్లాడుతూ పల్లె అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు, పల్లెల్లో మౌళిక సౌకర్యం కల్పనకు కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఆయన సూచించారు, పల్లెలకు రహదారి సౌకర్యం కల్పించుటకు ప్రధాన సడక్ యోజన, రైతులకు పైసల్ య్జెజనా, యువతకు మేక్ ఇన్ ఇండియా, నిరుపేదల కూలీల కోసం ఉపాధి పనులు పల్లెల్లో వేగంగా జరుగుతున్నాయని అన్నారు, కేంద్ర ప్రభుత్వం పథకాలతో ప్రజలకు మెలు జరుగుతుందని అయన వివరించారు, ప్రజాసంక్షేమానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అయన సూచించారు.

## మంచినీటి లైన్లను రోడ్లను త్వరితి గతిన పూర్తి చేస్తా నని స్థానికులకు మాట ఇచ్చిన కొండాపూర్ కార్పొరేట్ అమీద్ పటేల్



శేరిలింగంపల్లి ప్రజా పాలన న్యూస్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ దర్గా కాలనీ మరియు పాన్ మక్తా జెఅర్ సి కన్వెన్షన్ పక్కన ఉన్న స్మశాన వాటిక పరిసరాలలో స్థానిక ప్రజలు, నాయకులతో కలసి కొండాపూర్ డివిజన్ గౌరవ కార్పొరేటర్ శ్రీ హమీద్ పటేల్ గారు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజలు కలసి గతంలో తెలిపిన సమస్యలు సత్వరమే పరిష్కరించినందుకు గాను కార్పొరేటర్ హమీద్ పటేల్ ని సత్కరించారు. తదనంతరం స్థానికంగా ఉన్న స్మశాన వాటికలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. పాన్ మక్తా, సాయి నగర్ దర్గాలలో ఉన్న రెండు స్మశాన వాటికలలో అభివృద్ధి పనులను చేపట్టి, మెరుగైన వసతులను కల్పించి, ప్రజలకు త్వరితగతిన అందుబాటులోనికి తీసుకోనివస్తామని హామీ ఇచ్చారు. కొన్ని చోట్ల మిగిలి ఉన్న మంజీరా మంచి నీటి లైన్లు, రోడ్లను కూడా పూర్తి చేస్తామని స్థానిక ప్రజలకు, నాయకులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ తెలియజేశారు. కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా నేమూరి రాములు గౌడ్, మూల అంజి బాబు గౌడ్, చెట్టి సుదర్శన్ గౌడ్, నేమూరి సురేష్ గౌడ్, నక్క నరేందర్ గౌడ్, అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## కొత్త ఐడియా తో రైల్వేకు కాసుల వర్షం

న్యూఢిల్లీ :రైల్వేశాఖ సరికొత్త ఐడియా ఆ శాఖకు కాసుల వర్షం కురిపిస్తున్నది. 150 సంత్సరాలుగా దేశంలో రైళ్లు సేవలు అందిస్తున్నాయి. నిరంతరం వేల కిలోమీటర్ల మేర రైళ్లు పరుగులు తీస్తున్నాయి. దేశంలో 50 సంత్సరాల నుంచి సేవలు అందిస్తున్న రైల్వే పెట్టెలు అనేకం ఉన్నాయి. అవి ప్రస్తుతం ఫిట్నెస్ సమస్యలు ఎదుర్కొంటున్నాయి. కొన్నింటిని మ్యానేజ్ చేసి ఏదోలా నడిపిస్తున్నారు. ఫిట్నెస్ సమస్యలను ఎదుర్కొంటున్న రైల్వే కోచ్లు అనేకం ఉన్నాయి. వీటిని అలాగే వదిలేస్తే తుప్పుపట్టిపోతాయి. వీటిని ఎలాగైనా వినియోగించుకోవాలని చూసిన రైల్వేశాఖ కొత్తగా ఆలోచించింది. బిజీగా ఉన్న రైల్వేస్టేషన్లు, రైల్వే ఖాళీ స్థలాల్లో రైల్వే కోచ్లతో హోటల్స్ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. మొదట మధ్యప్రదేశ్లోని భోపాల్లో కోచ్లతో హోటల్ ను ఏర్పాటు చేశారు. రైల్వే వర్క్షాప్లో హోటల్కు అనుగుణంగా మార్పులు చేసి హోటల్ను ఏర్పాటు చేశారు. భోపాల్లో ఏర్పాటు చేసిన హోటల్కు మంచి రెస్పాన్స్ రావడంతో జబల్పూర్ స్టేషన్ వద్ద మరో హోటల్ను ఏర్పాటు చేశారు. అక్కడ కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో దేశంలోని అనేక స్టేషన్ల వద్ద రైల్వే కోచ్లతో హోటల్స్ను ఏర్పాటు చేసేందుకు రైల్వేశాఖ సిద్దమయింది.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పందు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## నేడు - నాడు

'రేపటి డాక్టర్లు ఎవరు? ఇంజనీర్లు ఎవరు? సైంటిస్టులు ఎవరు?'

'మేమే'.

'రేపటి కలెక్టర్లు ఎవరు? అధికారులు ఎవరు?'

'మేమే'.

'రేపటి ఎమ్మెల్యేలు ఎవరు? మంత్రులు ఎవరు?

'మేమే'.

'రేపటి ముఖ్యమంత్రులు ఎవరు? ప్రధానమంత్రులు ఎవరు?'

'మేమే'.

'రేపటి సమాజ నిర్మాతలు ఎవరు?'

'మేమే'.

'రేపటి ప్రపంచం ఎవరిది?'

'మాదే'.

అని ప్రతిదానికి మేమే అంటూ బాలికలు నినదిస్తుంటే మాలో కలిగిన ఆనందాన్ని మాటల్లో పెట్టలేము.

మేము చిన్నప్పుడు ఎలా చదువుకున్నామో, ఎంత కష్టపడ్డామో వారికి వివరించాను. ఆనాటి స్థితిగతులు ఎలా ఉండేవో, వారితో చెప్పి...

'మా కలల పంట మీరు. మా స్వప్నం ఈ గురుకుల పాఠశాల'. అని చెప్తూ ఆనాటి టీచర్లు మా పాఠశాలలు ఎలా ఉండేవో వివరించాను. అనేక గురుకుల పాఠశాలలను సందర్శించి నాటికి నేటికి గల పరిణామాన్ని, ఉజ్జ్వల భవిష్యత్తును చెప్పేవాడిని.

ఆరవ గరగతిలో ఎనుగంటి రాజమల్లయ్య సారు మాకు చదువు చెప్పేవాడు. ఆయన రిటైర్ అయిన తర్వాత కూడా చదువు చెప్పడం మానలేదు. జగిత్యాలలో మార్కండేయ గుడిలో పేద పిల్లలకు కనీస ఫీజుతో చదువు చెప్పేవాడు. ఆయన చిన్నప్పుడు చెప్పిన మాటలు గురుకుల పాఠశాలల్లో గుర్తు చేసేవాడిని. చదువులో బాగా చదువుకునేవారితో పోటీ పడాలి. ఆదర్శంగా తీసుకోవాలి. డబ్బు విషయంలో అందరికన్నా పేదవారిని చూసి, వారికన్నా మెరుగ్గా ఉన్నామని భావించాలి. చినిగిన బట్టలైనా సరే ఉతుక్కొని శుభ్రంగా, పరిశుభ్రంగా ఉండాలి అని చెప్పేవాడిని. ఇలా గురుకుల పాఠశాల విద్యార్థులలో పంచుకున్న అనేక అనుభవాలను సంక్షిప్తంగా పేర్కొంటాను.

ఇలా గురుకుల పాఠశాలలను సందర్శించిన ప్రతిచోటా నా బాల్యాన్ని, ఆనాటి కష్టాలను, స్వామి వివేకానంద, లాల్‌బహదూర్ శాస్త్రి వంటివారు కూడా బాల్యంలో ఎదుర్కొన్న కష్టాలను ముచ్చటించేవాడిని. అలా ముచ్చటించే క్రమంలో ఇరవైయేళ్ళ క్రితం నుండి రాస్తూ వచ్చిన స్వీయ చరిత్ర అనుకోకుండా ఒక వరుసక్రమంలోకి మారుతూ వచ్చింది. అలా నాక్కూడా మేలు జరిగింది.

మా చిన్నప్పుడు ఇంట్లో కరెంటు లేదు. నల్లా లేదు. గచ్చు లేదు. పెండ తేవాలి. ఎర్రమట్టి తేవాలి. అలుకు చల్లాలి. ఇల్లు ఊడవాలి. ఎర్రమట్టితో ఇల్లు అలకాలి. బావిమీద చాంతాడుతో నీళ్ళు చేది తేవాలి. బర్లమంద వెంట వెళ్ళి పెండ తేవాలి. ఏ పని చేయకపోయినా సదువు బందు పెట్టు అనేది మా అమ్మ. దాంతో అన్ని పనులు చేసుకుంటూ చదువుకున్నాను. 1975లో ప్రభుత్వ ఉద్యోగం వచ్చాక 1977-78 వేసవి సెలవుల్లో కరెంటు, నల్లా పెట్టించడం జరిగింది. షాబాద్ బండ పరిపించుకోవడం కూడా జరిగింది. అందుకు మా సందిలోకి ప్రత్యేకంగా రెండు కరెంట్ పోల్స్ వేయాల్సి వచ్చింది. మూడు కనెక్షన్లు తీసుకుంటే ఒక పోల్ వేస్తారట. అందుకని ఆరు కనెక్షన్లు తీసుకుని ఉన్నట్టు దరకాస్తు చేసి ఆఫీసు చుట్టూ తిరిగితే కరెంట్ పోల్స్ వేశారు. అలా కరెంటు వచ్చింది. నల్లా కూడా మెయిన్ రోడ్డునుండి మూడువందల అడుగులకు పైగా దూరానికి పెట్టించాల్సి వచ్చింది. అదికూడా ఎంతో ప్రయత్నంమీద సాధ్యపడింది. అందుకోసం అవసరం లేకపోయినా, నాలుగు నల్లలు అవసరమని దరకాస్తు రాసి ఆఫీసు చుట్టూ తిరిగితే నల్లాలు ఏర్పటయ్యాయి.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదుగా సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



మధిర ఫిబ్రవరి 8 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదుగా నిరుపేద కుటుంబాలకు అండగా సీఎం సహాయనిధి చెక్కులు మంగళవారం నాడు మధిర మున్సిపాలిటీ పరిధిలో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూఇప్పటికే మధిర నియోజకవర్గంలో వందలాదిమందికి %జవీ=ఖీ% చెక్కులు అందించాంసీఎం సహాయ నిధి తో మధిర నియోజకవర్గంలో వందలాది కుటుంబాలకు భరోసా కల్పించిన %ు=ా% సర్కారు మధిర పట్టణ పరిధిలో 4,41,500/- రూపాయల విలువ చేసే 11 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు పంపిణీ చేశారు మధిర మున్సిపాలిటీ పరిధిలో పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి %జవీ=ఖీ% చెక్కులు అందించిన లిజడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తెలిపారులినిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి అండగా ఉంటుందని, పేద, మధ్య తరగతి కుటుంబాల వారు వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు పడకూడదని ముఖ్యమంత్రి కేసీఆర్ సహృదయం తో ఆలోచించి సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు..మంగళవారం నాడు మధిర మున్సిపాలిటీ పరిధిలో మధిర టౌన్, మడుపల్లి, అంబారుపేట లో సీఎం సహాయ నిధి నుండి మంజూరైన %జవీ=ఖీ% చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గంలో వందలాది మందికి %జవీ=ఖీ% చెక్కులను పంపిణీ చేశామన్నారు దీనితో వందలాది కుటుంబాలకు %ు=ా% సర్కారు భరోసా కల్పించిందని ఆయన తెలిపారు.. పలు అనారోగ్య సమస్యలతో వివిధ రకాల హాస్పిటల్స్ నందు చికిత్స పొందిన అనంతరం అక్కడ వారికి అయిన ఖర్చులను ఇప్పించి ఆదుకోవాలని సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి అందరికీ ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు.. గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు %జవీ=ఖీ% చెక్కులు వేల మందికి ఎక్కడో ఒకరికి మాత్రమే వచ్చేవని కానీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత %ు=ా% సర్కారు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సహాయం అందిస్తున్నారని పేర్కొన్నారు.. పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయం ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతుందని అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కనుమూరు వెంకటేశ్వరావు సత్యంబాబు దొడ్డ మురళి శ్రీనివాస్ అప్పారావు బత్తుల శ్రీను మున్సిపల్ చైర్మన్ మొండితోక లత మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరావు వార్డు కౌన్సిలర్ రజిని శ్రీనివాస్ మల్లాది వాసు వైస్ చైర్మన్ విద్యా లత కౌన్సిలర్ లక్ష్మి ఓంకార్ మేడికొండ కళ్యాణి కిరణ్ మాధవి మధిర సేవ సమితి అధ్యక్షులు ప్రసాద్ కపిలవాయి జగన్ మోహన్ రావు టిఆర్ఎస్ నాయకుల్ను వెంకట్ రెడ్డి అనుబంధ సంఘాలు పాల్గొన్నారు

## సభ్యత్వాలూ నమోదు చేసిన వారిని సత్కరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్




మధిర ఫిబ్రవరి 8 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు లిసూరంసెట్టి కిషోర్‌లి అధ్యక్షతన సభ్యత్వ నమోదు ఎన్రోలర్ ల సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధిర మండలం సభ్యత్వ నమోదు లిఇన్చార్జి పెంద్ర అంజయ్యలి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మధిర మండలంలో అనుకున్న దానికంటే కూడా సభ్యత్వాలు వేగంగా నమోదవుతున్నాయని ఇలాగే ఇంకా నమోదు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మధిర మండలంలో ఐదు వందల సభ్యత్వాలు నమోదు చేసిన లిపగిడిపల్లి డేవిడ్‌లి లిజాకీర్ హుస్సేన్‌లి లిఅదురీ శీనులి లిపులి బండ్ల చిట్టిబాబులి లకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ కాంగ్రెస్ నాయకులు సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలో రాష్ట్రంలో ప్రజలతో సంబంధాలు ఉన్నా పార్టీ అని అందుకే స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా పార్టీలో ప్రజలు అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున నిరుద్యోగ లు అన్ని వర్గాలకు పెద్ద ఎత్తున పార్టీ సభ్యత్వ నమోదు చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిచావా వేణలి,కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు బిసి సెల్ మండల అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవి కుమార్ కిసాన్ సెల్ మండలాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కె ఫయాజ్, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు %ఆత్‌బఎ% మండల అధ్యక్షుడు కోరంపల్లి చంటి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మువ్వ వెంకయ్య బాబు సర్పంచ్ ఎస్.కె మదర్ సొసైటీ డైరెక్టర్లు వనమా పిచ్చయ్య కనక పూడి కరుణాకర్, సంపాశాల రామకృష్ణ, రావిలాల సత్యనారాయణ కృష్ణారావు బుర్ర శీను, సూర్యదేవర హనుమంత్ రావు , యడ్ల సాంబయ్య ఎడ్లపల్లి వెంకటకృష్ణ భూక్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణ తెరాస మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎండి.ఎజాజ్ నియామకం



బెల్లంపల్లి ఫిబ్రవరి 8 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణ తెరాస మైనారిటీ సెల్ అధ్యక్షులుగా సీనియర్ నాయకులు ఎండి ఎజాజ్ ను నియమించినట్లు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు.మంగళవారం నాడు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నియామక పత్రం అందజేసిన అనంతరం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ పదవులు తీసుకోవడం కాదని పదవులకు తగిన న్యాయం చేయాలని పార్టీ పటిష్టతకు కృషి చేయాలని అప్పుడే దానికి అర్థం ఉంటుందని ఆయన అన్నారు.ఈ సంధర్భంగా ఎజాజ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పార్టీ ని నమ్ముకొని,పార్టీ ఆదేశానుసారం చెప్పిన పనులను చేశానని,నాకు ఈ పదవి రావడం మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. తనను అధ్యక్షులుగా నియామకం చేసినందుకు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కి,మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత కు,వైస్ చైర్మన్ సుదర్శన్ కు,పట్టణ అధ్యక్షులు బొడ్డు నారాయణకి,వర్కింగ్ ప్రెసిడెంట్ నూనెటి సత్యనారాయణ, కౌన్సిలర్లు గెల్లి రాయలింగు, రాములునాయక్,సురేష్,రమేష్,అశోక్ గౌడ్ , నిలికృష్ణ,చంద్రశేఖర్, సూరం సంగీత బానేష్, మంగమూర్తి, గోలిశివ,సాన శ్రావణ్,హనీఫ్ లకు ఆయన ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు.నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఎజాజ్ ను పట్టణ మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కలిల్,సభ్యులు సలీమ్,ఉల్ఫాత్, సిరాజ్,సర్వర్ లు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తో పాటు తెరాస ప్రజా ప్రతినిధులు పలువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టండి: ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి ఫిబ్రవరి 8 ప్రజా పాలన ప్రతినిధి: కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి మణిహారం లాంటి సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేసి సింగరేణి కార్మికుల, ఉద్యోగుల పొట్టకొట్టడానికి సిద్ధమైందని, ఈ కార్మిక వ్యతిరేక చర్యలను కార్మికులంతా ఉద్యమించి కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టి సింగరేణిని ప్రైవేటీకరణను కాకుండా కాపాడుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు.మంగళవారం నాడు బెల్లంపల్లి ఏరియా అబ్బాపూర్ ఉపరితల గని వద్ద ఏర్పాటు చేసిన గేట్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతు సింగరేణి సంస్థ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు చేస్తున్న పోరాటానికి మేము ఉద్యమంలో సింగరేణి కార్మికులు,ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులమైన మేము కూడా భాగస్వామ్యం అవుతామని, అలాగే రేపు జరిగే నిరాహార దీక్షకు సింగరేణి కార్మికులు, ఉద్యోగులు అందరూ హాజరై విజయవంతం చేసి మన ఐక్యతను ఢిల్లీ వరకు చాటిచెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బెల్లంపల్లి ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు మాత్రాజు శ్రీనివాసరావు , తెరాస, టీబీజీకేఎస్ నాయకులు ధరావత్ మంగిలాల్, మెరుగు రమేష్ , అన్నం లక్ష్మయ్య, రాజేశం , గురుజల రమేశ్ , తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ఆరోగ్యాన్ని పట్టించు కోలేదు




మంచిర్యాల బ్యూరో, పిబ్రవరి 08, ప్రజాపాలన : కేంద్ర బడ్జెట్2022-23లో వైద్య,ఆరోగ్య రంగాలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిందని , కేంద్ర ప్రభుత్వం మొక్కుబడిగా , తాత్కాలిక ఆలోచనతోనే ప్రస్తుత కేటాయింపులు చేసినట్లు అనిపిస్తోందని రైట్ టు హెల్త్ ఫోరమ్ ఫౌండర్ ప్రెసిడెంట్ అడ్వకేట్ రాజలింగు మోతె అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి స్థాయిలో వైద్య సేవలను అందించే ఏర్పాటు చేయవలసిన తరుణంలో కూడా ఇలాంటి బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరమన్నారు. ప్రజారోగ్య వ్యవస్థను పటిష్టత, జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం, మానసిక ఆరోగ్య కార్యక్రమం, కోవిడ్ నిబంధనలు, పిల్లలకు మహిళలకు ఆరోగ్య సేవలు లాంటి కార్యక్రమాల కోసం తగినన్ని నిధులు కేటాయించలేదన్నారు. ప్రస్తుత బడ్జెట్లో వైద్య ఆరోగ్య రంగం కోసం కేటాయించిన కేటాయింపులు గత ఏడాది సవరించిన అంచనాలకు దాదాపు సమానంగా ఉన్నాయన్నారు.ఈ ప్రభుత్వం దేశ ఆరోగ్యాన్ని పోషకాహారాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. ఈ కేటాయింపులన్నీ కార్పొరేట్ కంపెనీల కోసమేనని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుమ్మల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్, నాయకులు కర్ణ కంటి రవీందర్, జంబోజి శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 20 నుండి ఇంటర్ పరీక్షలు


తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ఈనెల నుండి మార్చి నెల 20 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు రెండో సంవత్సరం పరీక్షలు మార్చి 21 నుండి ఆదివారం ప్రాక్టికల్ క్లాస్ గ్రూప్ పరీక్షలు మార్చి 23 నుండి ఏప్రిల్ వరకు జరుగుతాయని జిల్లా శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు ఉమెన్ వెలివేషన్ ఏప్రిల్ 12 న జరుగుతుందని తెలిపారు.

## కవ్వాల్ గ్రామపంచాయతిలో డిఎల్పీఒ తనిఖీ



జన్నారం రూరల్ , పిబ్రవరి 08, ప్రజాపాలన: మండల కవ్వాల్ గ్రామపంచాయతి కార్యాలయంలో మంచిర్యాల డిఎల్పిఓ ప్రభాకర్ రావు మంగళవారం తనిఖీ చేశారు., ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పథకాల వివరాలను పరిశీలించారు., అనంతరం గ్రామపంచాయతి చేపట్టిన అన్ని అభివృద్ధి పథకాల వివరాలను రికార్డులలో సక్రమంగా నమ్మెదు చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. , ఈ కార్యక్రమంలో జన్నారం మండల పంచాయతీ అధికారి ఎస్, రమేష్, గ్రామ ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి కన్సల్టెన్సీ ఇంజనీర్ల డైరీ ఆవిష్కరణ



హైదరాబాద్ 8 ఫిబ్రవరి ప్రజాపాలన:తెలంగాణ ఉపాధి హామీ పథకం (ఎంప్లాయ్ మెంట్ గ్యారంటీ స్కీం) జిల్లా కన్సల్టెన్సీ ఇంజనీర్ల సంఘం డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించిన సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజర్షి షా.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తెలంగాణ ఈజీఎస్ జిల్లా కన్సల్టెన్సీ ఇంజనీర్ల సంఘం డైరీ మరియు క్యాలెండర్ ను సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజర్షి షా, డి.ఆర్.డి.ఎ. పిడి శ్రీనివాసరావు మరియు అడిషనల్ పిడి ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కన్సల్టెన్సీ ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.ఉదయ్ కుమార్ తో పాటు వివిధ మండలాలకు చెందిన ఇసి లు పాల్గొన్నారు.




## సఖి.. సామాన్యుడు మంచి ఛాన్స్ మిస్






కరోనా థర్డ్ వేవ్ వల్ల మరోసారి బాక్సాఫీస్ వెలవెల కనబడుతోంది. జనవరి నుండి మొదలుకుని ఇప్పటి వరకు బాలీవుడ్ లో పెద్ద సినిమాలు ఏమీ విడుదల కాలేదు. కాని తెలుగు లో సంక్రాంతికి బంగార్రాజు తో పాటు కొన్ని సినిమాలు విడుదల అయ్యి సందడి చేసే ప్రయత్నం చేశాయి. అయితే సంక్రాంతి తర్వాత పరిస్థితి నార్మల్ గానే ఉన్నా కూడా పెద్ద సినిమాలు విడుదలకు ముందుకు రాలేదు. మీడియం బడ్జెట్ సినిమాలు మాత్రమే ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. చిన్న సినిమాలు డబ్బింగ్ సినిమాలు మీడియం సినిమాలు ఇలా సంక్రాంతి సీజన్ తర్వాత ప్రేక్షకుల ముందుకు వారం వారం వస్తూనే ఉన్నాయి. అందులో ప్రధానంగా చర్చ జరిగిన సినిమాలు కీర్తి సురేష్ నటించిన గుడ్ లక్ సఖి మరియు విశాల్ నటించిన సామాన్యుడు. గుడ్ లక్ సఖి సినిమా గత వారం విడుదల అవ్వగా ప్రేక్షకుల తిరస్కరణకు గురి అయ్యింది. ఇక మొన్న శుక్రవారం విశాల్ నటించిన డబ్బింగ్ మూవీ సామాన్యడు విడుదల అయ్యింది. ఈ రెండు సినిమాలు కూడా పోటీ లేక పోవడంతో సాలిడ్ రిలీజ్ ను దక్కించుకున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో భారీగా వీరికి థియేటర్లు దక్కాయి. విశాల్ నటించిన సామాన్యుడు సినిమా కు గతంలో విశాల్ నటించిన ఏ ఒక్క సినిమాకు దక్కని థియేటర్లు దక్కాయి. దాంతో మంచి వసూళు నమోదు అవ్వడం ఖాయం అని అంతా భావించారు. కీర్తి సురేష్ సినిమాకు కూడా బిగ్ రిలీజ్ అవకాశం దక్కింది. సోలో రిలీజ్ ను ఈ సినిమాలు సద్వినియోగం చేసుకోలేక పోయాయి. మినిమం వసూళ్లను దక్కించుకోలేక చేతులు ఎత్తేశాయి. సినిమాలు మినిమం పాజిటివ్ రెస్పాన్స్ దక్కించుకున్నా కూడా పోటీ సినిమాలు లేక పోవడం వల్ల జనాలు థియేటర్లకు క్యూ కట్టే వారు. తద్వారా భారీగా వసూళ్లు నమోదు అయ్యేవి అంటూ ట్రేడ్ విశ్లేషకుల అభిప్రాయం. కాని దురదృష్టం కొద్ది రెండు సినిమాలు కూడా నెగటివ్ టాక్ ను నెగటివ్ రివ్యూలను దక్కించుకున్నాయి. దాంతో వసూళ్ల విషయంలో మరీ దారుణమైన నెంబర్స్ నమోదు అయ్యాయి. గుడ్ లక్ సఖి సినిమా వసూళ్లు మరీ దారుణంగా ఉన్నాయని.. కీర్తి సురేష్ స్థాయికి ఆ వసూళ్లు అంటే నమ్మశక్యంగా లేవు అంటున్నారు. ఇక విశాల్ డబ్బింగ్ మూవీ సామాన్యుడు కు మొదటి రోజు కేవలం 50 లక్షల షేర్ మాత్రమే వచ్చిందట. సరే సినిమా లాంగ్ రన్ లో జనాల దృష్టిలో పడి మరే సినిమాలు లేక పోవడంతో క్యూ కడుతారని మేకర్స్ భావించారు. కాని రెండవ రోజు మూడవ రోజు కూడా అంతకు దారుణమైన వసూళ్లు వచ్చాయట. దాంతో చాలా థియేటర్లు మూడవ రోజే సినిమాను తొలగించాయని తెలుస్తోంది. థియేటర్ల మెయింటెన్స్ కూడా రాకపోవడంతో చాలా చోట్ల తొలగించారనే టాక్ వినిపిస్తుంది. ఈ రెండు సినిమాలు కూడా ఒక మంచి టైమ్ లో విడుదల అయినా కూడా దురదృష్టం కొద్ది అట్టర్ ఫ్లాప్ అయ్యి మంచి వసూళ్లను మిస్ చేసుకున్నారు. ఈనెలలో పెద్ద సినిమాల విడుదల జోరు మొదలు అయ్యింది. ఖిలాడి నుండి మొదలుకుని వరుసగా క్రేజీ సినిమాలు మే వరకు బాక్సాఫీస్ వద్దకు రాబోతున్నాయి. అందులో ఏ సినిమాలు బాక్సాఫీస్ ను షేక్ చేస్తాయి.. ఏవి నిరాశ పర్చుతాయో చూడాలి.

## 'డీజే టిల్లు' రొమాన్స్ చూసి అలా అనుకోవద్దట!

ఈ నెలలో .. ఈ వారంలో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్న సినిమాల్లో 'డీజే టిల్లు' ఒకటి. సిద్ధు జొన్నలగడ్డ – నేహా శెట్టి జంటగా నటించిన ఈ సినిమాను ఈ నెల 12వ తేదీన విడుదల చేస్తున్నారు. సితార బ్యానర్ పై సూర్య దేవర నాగవంశీ నిర్మించిన ఈ సినిమాకి విమల్ కృష్ణ దర్శకత్వం వహించాడు. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో అటు సోషల్ మీడియాలోను .. ఇటు బయట కూడా ఈ సినిమా ప్రమోషన్స్ వేగం పెంచారు. తాజా ఇంటర్వ్యూలో ఈ సినిమా దర్శకుడు విమల్ కృష్ణ మాట్లాడాడు. "నేను షార్ట్ ఫిలిమ్స్ నుంచి ఈ వైపుకు వచ్చాను. మధ్యలో కొన్ని సినిమాలలో నటించాను కూడా. అయితే మొదటి నుంచి కూడా డైరెక్షన్ పైనే దృష్టి ఉండేది. అందువలన దర్శకత్వంపైనే పూర్తి దృష్టి పెట్టేసి .. ఆ దిశగానే ముందుకు వెళ్లాలని అనుకున్నాను. అప్పటి నుంచి కథలను తయారు చేసుకునే పనిలో పడ్డాను. మూడు .. నాలుగు కథలను సిద్ధం చేసుకున్నాను. అయితే ఒక దర్శకుడిగా ముందుగా యూత్ కి చేరువ కావాలనే ఉద్దేశంతో 'డీజే టిల్లు' చేయాలని నిర్ణయించుకున్నాను. సిద్ధు జొన్నలగడ్డతో నాకు పదేళ్లుగా మంచి పరిచయం ఉంది. ఆయన అయితే ఈ పాత్రకి కరెక్టుగా సెట్ అవుతాడని అనిపించింది. ఈ కథను గురించి ఆయనకి చెప్పగానే సూపర్ గా ఉందనేశాడు. స్క్రిప్ట్ విషయంలో త్రివిక్రమ్ గారి సలహాలు .. సూచనలు తీసుకుంటూ ముందుకు వెళ్లాము. ఈ కథకి సిద్ధూనే సంభాషణలు రాశాడు. ఈ సినిమా నుంచి ట్రైలర్ ను వదిలిన తరువాత ఇది రొమాంటిక్ సినిమా అని అంతా అనుకుంటున్నారు .. కానీ అది నిజం కాదు. రొమాన్స్ అనేది సందర్భాన్ని బట్టే తెరపై కనిపిస్తుంది కానీ .. కథ అంతా కూడా రొమాన్స్ ఉండదు. ఫ్యామిలీ ఆడియన్స్ ఈ సినిమాను హాయిగా చూడవచ్చు. సితార బ్యానర్ కి మంచి పేరు ఉంది .. ఈ బ్యానర్ పై ఇంతవరకూ వచ్చిన సినిమాలలో విజయవంతమైనవే ఎక్కువ. అన్ని సినిమాలు కూడా ఫ్యామిలీ ఆడియన్స్ చూడదగినవే. దీనిని బట్టి ఈ సినిమా కూడా ఫ్యామిలీ ఆడియన్స్ చూడదగినదే అనే విషయం అర్థమైపోతూనే ఉంది. ఈ సినిమా విడుదలైన తరువాత టీమ్ లోని వాళ్లందరికీ మంచి పేరు వస్తుంది. ట్రైలర్ బయటికి రాగానే ఇతర బ్యానర్ల నుంచి నాకు కాల్స్ వచ్చాయి. తరువాత ఏ సినిమా చేయనున్నది త్వరలో చెబుతాను" అన్నాడు. 'ఖిలాడి' సినిమా మరుసటి రోజునే వస్తున్న ఈ సినిమా ఎలాంటి రిజల్టును రాబడుతుందో చూడాలి.




## పవన్ తమిళ రీమేక్ కు త్రివిక్రమ్ సాయం..?



మామా అల్లుళ్ళు పవన్ కళ్యాణ్ – సాయి ధరమ్ తేజ్ కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. 'వినోదయ సీతమ్' అనే తమిళ రీమేక్ లో వీరిద్దరూ నటించనున్నారని తెలుస్తోంది. కోలీవుడ్ నటుడు దర్శకుడు సముద్రఖని తెరకెక్కించిన ఈ మూవీ ఇటీవల నేరుగా ఓటీటీలో విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకుంది. దీంతో ఇప్పుడు తెలుగు రీమేక్ లో పవన్ – సాయి తేజ్ నటిస్తున్నారని వార్తలు వస్తుండటంతో అందరిలో ఈ ప్రాజెక్ట్ పై ఆసక్తి నెలకొంది. 'వినోదయ సీతమ్' తెలుగు రీమేక్ ను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ భాగస్వామ్యంతో పవన్ కళ్యాణ్ తన సొంత బ్యానర్ పీకే క్రియేటివ్ వర్క్స్ మీద నిర్మిస్తారని తెలుస్తోంది. అంతేకాదు ప్రస్తుతం 'భీమ్లా నాయక్' సినిమాలో పవన్ తో కలిసి నటిస్తున్న మాతృక డైరెక్టర్ సముద్రఖని.. ఈ రీమేక్ కు దర్శకత్వం వహించనున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్ లో అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడా భాగం కానున్నారని టాక్ నడుస్తోంది. పవన్ కళ్యాణ్ – త్రివిక్రమ్ మధ్య ఎలాంటి అనుబంధం ఉంటుందనేది ఇండస్ట్రీలో అందరికీ తెలుసు. సినిమాలతోనే కాకుండా వ్యక్తిగతంగానూ ఇద్దరూ చాలా సన్నిహితంగా ఉంటారు. పవన్ తో మూడు సినిమాలు డైరెక్ట్ చేసిన త్రివిక్రమ్.. ఆయన కోరిక మేరకు స్టార్ డైరక్టర్ గా కొనసాగుతున్నప్పటికీ స్క్రీన్ ప్లే – డైలాగ్స్ అందించడానికి రెడీగా ఉంటారు. గతంలో పవన్ కోసం 'తీన్ మార్' అనే రీమేక్ చిత్రానికి వర్క్ చేసిన త్రివిక్రమ్.. ప్రస్తుతం 'భీమ్లా నాయక్' అనే రీమేక్ చిత్రానికి స్క్రీన్ ప్లే – మాటలు సమకూర్చారు. అంతేకాదు అన్నీ దగ్గరుండి చూసుకుంటున్నారు. అయితే ఇప్పుడు 'వినోదయ సీత' రీమేక్ ను తెలుగు నేటివిటీకి.. పవన్ కల్యాణ్ ఇమేజ్ కు తగ్గట్టు మార్పులు చేర్పులు చేసే బాధ్యతను కూడా త్రివిక్రమ్ కు అప్పగించాలని అనుకుంటు న్నారట. 'అల వైకుంఠపురములో' తర్వాత ఖాళీగా ఉండటం.. ఎన్టీఆర్ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అవడంతో త్రివిక్రమ్ 'భీమ్లా నాయక్' సినిమా కోసం పని చేయడానికి కుదిరింది. కానీ ఇప్పుడు మహేష్ బాబుతో చ%ూావీదీ%28 సినిమాని ప్రారంభించారు త్రివిక్రమ్. ఏప్రిల్ నుంచి ఈ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనుంది. ఇలాంటి టైంలో పవన్ కళ్యాణ్ సినిమా కోసం ఏమాత్రం సమయం కేటాయిస్తారనేది చూడాలి. ఇకపోతే 'వినోదయ సీతమ్' సినిమా జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. మొన్నటిదాకా తెలుగు వెర్షన్ కూడా అందుబాటులో ఉండేది. ఎప్పుడైతే పవన్ కళ్యాణ్ రీమేక్ చేయాలని నిర్ణయించుకున్నారో.. యాప్ నుంచి తెలుగు డబ్బింగ్ వెర్షన్ ను తొలిగించి నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఈ సినిమాకి తెలుగులో సమర్పించనున్నారు.

## అది కొంతమంది హీరోయిన్లకు మాత్రమే సాధ్యం .. అంతే!

ఏ భాషలో నైనా .. ఏ సినిమా ఇండస్ట్రీలోనైనా హీరోయిన్ల కెరియర్ కొంతకాలం మాత్రమే ఉంటుంది. ఆ తరువాత వాళ్లు కేరక్టర్ ఆర్టిస్టుగా అక్క .. వదిన .. అమ్మ పాత్రలు చేసుకుంటూ వెళుతుంటారు. అలా చేయడం ఇష్టం లేనివారు హీరోయిన్ గా అవకాశాలు తగ్గగానే తప్పుకుంటూ ఉంటారు. ఇండస్ట్రీలోనే ఎక్కువ కాలం ఉన్న హీరోయిన్లు గతంలో తాము ఏ హీరోతో జోడీ కట్టారో .. అదే హీరోకి తల్లి పాత్రలు కూడా వేశారు. అయినా ప్రేక్షకులు అంగీకరించడం విశేషం. ఆ హీరోయిన్స్ ఆ హీరోల సరసన ఆడిపాడిన కాలానికీ ఆ తరువాత తల్లి పాత్రలు చేసిన కాలానికి మధ్య ఎక్కువ గ్యాప్ ఉండటం అందుకు ఒక కారణంగా చెప్పుకోవచ్చు. అయితే ఈ జోడీ భలే కుదిరింది అనుకున్న జంటలు ఆ తరువాత అన్నాచెల్లెళ్లుగా .. తల్లీ కొడుకులుగా తెరపైకి వస్తే ప్రేక్షకులు అంగీకరించడం కష్టమే. తెలుగులో అక్కినేని – సావిత్రి హిట్ పెయిర్ అనే విషయం తెలిసిందే. ఈ ఇద్దరూ ఒక సినిమాలో అన్నా చెల్లెళ్లుగా చేయవలసి వచ్చింది. తమని అలా చూడటానికి జనం ఇష్టపడరు అని ఆ సినిమా చేయడానికి అక్కినేని ఒప్పుకోలేదు. కానీ అదే సావిత్రికి 'రక్త సంబంధం'లో అన్నగా ఎన్టీఆర్ నటించారు. ఆ పాత్రల్లో వాళ్లు అంతగా ఒదిగిపోయిన కారణంగా ప్రేక్షకులు మిగతా విషయాలను పట్టించుకోలేదు. 'రక్త సంబంధం' వంటి కథలు .. అలాంటి ప్రయోగాలు అంత తేలికగా వర్కౌట్ కావు. తమ అభిమాన హీరో సరసన అందాల రాశిగా అలరించిన కథానాయికలు .. ఆ తరువాత అదే హీరోకి తల్లి పాత్రలు చేస్తే ప్రేక్షకుల మనసు ఒప్పుకోదు. దాంతో ప్రాజెక్టు దెబ్బతినే ప్రమాదం ఉంది. అలా కాకుండా తమ అభిమాన హీరో జోడీగా అందాల సందడి చేసిన భామలు ఆ తరువాత వారికి తల్లి పాత్రల్లో కనిపించినా అభిమానులు ఒప్పుకోవాలంటే ఆ సినిమాల మధ్య గ్యాప్ బాగా ఉండాలి. అప్పుడే పాత విషయాలను పట్టించుకోవడం మానేసి కొత్త కథలపైనే వాళ్లు దృష్టి పెడతారు. అలా చూసుకుంటే తెలుగు తెరను ప్రభావితం చేసిన ప్రేమకథలు రెండే రెండు. ఒకటి ఏఎన్నార్ 'దేవదాసు' అయితే రెండవది ఎన్టీఆర్ 'మల్లీశ్వరి'. ఈ సినిమాలో ఎన్టీఆర్ – భానుమతి జోడీ ప్రేక్షకులను ఒక రేంజ్ లో అలరించింది. 'ఏడ తానున్నాడో బావా' అంటూ భానుమతి పాడుతుంటే వెంటనే వెళ్లి ఎన్టీఆర్ ఎక్కడున్నా వెతికి తీసుకొచ్చి ఆమె ముందు నిలబెట్టాలనిపిస్తుంది. అంతగా ఆ పాత్రలలో వాళ్లు జీవించారు. అలాంటి భానుమతి .. ఆ తరువాత 'సామ్రాట్ అశోక' సినిమాలో ఎన్టీఆర్ కి తల్లిగా కనిపించారు. అయినా ప్రేక్షకులు అంగీకరించారు .. ఆదరించారు. ఇక ఏఎన్నార్ కెరియర్ తొలినాళ్లలో .. అంటే సావిత్రి కంటే ముందుగా ఆయన సరసన అలరించిన కథానాయికగా అంజలీదేవి అనే చెప్పాలి. ఈ ఇద్దరి కాంబినేషన్లో వచ్చిన 'సువర్ణ సుందరి'ని ప్రేక్షకులు ఎప్పటికీ మరిచిపోలేరు. తెలుగు జానపదాల్లో ' సువర్ణ సుందరి' స్థానం ప్రత్యేకం. ఆ సినిమాలో 'పిలువకురా .. అలుగకురా' అంటూ ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసిన అంజలీదేవి ఆ తరువాత కాలంలో అక్కినేనికి తల్లి పాత్రల్లోను కనిపించారు .. మెప్పించారు. అలాగే చిరంజీవి సరసన 'మగధీరుడు' సినిమాలో ఆడిపాడిన జయసుధ 'రిక్షావోడు'లో ఆయన తల్లిగా కనిపించారు. అదే విధంగా వెంకటేశ్ జోడీగా 'స్వర్ణకమలం' వంటి హిట్ అందుకున్న భానుప్రియ ఆ తరువాత 'జయం మనదేరా'లో ఆయన తల్లిగా ఔరా అనిపించారు. వెండితెరపై హీరోలకి గల క్రేజ్ .. కెరియర్ ఎక్కువ కాలం ఉంటుంది. వివాహమనేది వాళ్ల కెరియర్ కి ఎలాంటి అంతరాయం కలిగించదు. అదే హీరోయిన్స్ విషయానికి వస్తే వివాహం .. పిల్లలు సమయంలో వాళ్ల కెరియర్ కి గ్యాప్ వస్తుంది. ఆ గ్యాప్ తరువాత కేరక్టర్ ఆర్టిస్టుగా మారిపోయే అవకాశాలు ఎక్కువ. ఈ లోగా ఆ హీరోల సరసన కొత్త హీరోయిన్లు చేరిపోతారు .. తెరపై వాళ్ల ట్రెండ్ కొనసాగుతూ ఉంటుంది. ఏదేమైనా ఒక హీరో జోడీగా మంచి మార్కులు కొట్టేసినవారు అదే హీరోకి తల్లిగా వేసే అవకాశం కూడా చాలా తక్కువమందికి మాత్రమే లభిస్తుంది. ఆ రకంగా ఆ హీరోయిన్లకు ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఇవ్వొచ్చు .. అలా కూడా ప్రేక్షకుల ను మెప్పించిన వాళ్ల నటనా పటిమను అభినందించవచ్చు.



"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
——డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
——డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989